ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 9 సంచిక : 55 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | శనివారం 1 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :9 ISSUE : 55 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | SAT 1 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం.. ప్రధాని మోదీ హెచ్చరిక

- సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం
- 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ శక్తి ఏంటో ప్రపంచానికి తెలిసిందన్న మోదీ
- గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను విస్మరించాయని విమర్శ
- దేశంలో నక్సలిజాన్ని చాలా వరకు నియంత్రించామని వెల్లడి
- చట్టవిరుద్ధ చొరబాటుదారులందరినీ ఏరివేస్తామని ప్రతిజ్ఞ

పెన్ పవర్ డెస్క్:శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా, ప్రపంచానికి కనిపించేలా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. ఈ రోజు పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. కేవలం బాహ్య శత్రువులకే

వివరాలు 2లో..



## కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- కుంచనపల్లిలో శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణ పనులు ప్రారంభం
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్
- మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు
- కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి నియోజకవర్గం, తాడేపల్లి మండలం కుంచనప ల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూ ర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయ పునఃనిర్మాణ పనులకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ శుక్రవారం శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకు

వివరాలు 2లో..





'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష..

## ఏ టెస్టుకైనా సిద్ధం

- సీఎం చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ ఫైర్
- నారా వారి సారా వ్యవహారం బయటపెట్టినందుకే కక్ష సాధింపు అని మండిపాటు
- తనను బద్నాం చేసి వైసీపీని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణ

పెన్ పవర్ డెస్క్:ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ పై వైసీపీ నేత జోగి రమేశ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను 'నారా వారి సారా' వ్యవహారాన్ని బయటపెట్టినందుకే తనపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని,

వివరాలు 2లో..

## అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే

- అమరావతి నిర్మాణ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం
- పనుల్లో వేగంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని స్పష్టీకరణ
- రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచన
- రాజధాని సుందరీకరణ, పచ్చదనంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశం
- ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తానని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు

వివరాలు 2లో..

## డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

- డీప్‌ఫేక్ టెక్నాలజీ పెద్ద గొడ్డలిపెట్టు అన్న చిరంజీవి
- తాను కూడా డీప్‌ఫేక్ బాధితుడినేనని వెల్లడి
- ఫిర్యాదు చేయగానే తెలంగాణ పోలీసులు వేగంగా స్పందించారని కితాబు



పెన్ పవర్ డెస్క్: డీప్‌ఫేక్ టెక్నాలజీ సమాజానికి ఒక పెద్ద గొడ్డలిపెట్టుగా మారుతోందని మెగాస్టార్ చిరంజీవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల తాను కూడా డీప్‌ఫేక్ బారిన పడ్డానని, కొందరు తన ఫొటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల వీడియోలు సృష్టించారని ఆయన వెల్లడించారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు ప్రభుత్వాలు తక్షణమే ప్రత్యేక చట్టాలు

వివరాలు 2లో..

## అమెరికా-భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

- ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం
- పదేళ్ల పాటు ఉండే ఒప్పందంపై సంతకం చేసిన ఇరుదేశాలు
- రాజ్‌నాథ్‌తో భేటీ కావడం సంతోషంగా ఉందన్న అమెరికా రక్షణ మంత్రి



పెన్ పవర్ డెస్క్:అమెరికా, భారత దేశాల మధ్య కీలక రక్షణ ఒప్పందం కుదిరింది. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్‌లు సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, భద్రత సహకారాన్ని పెంపొందించేందుకు ఉద్దేశించిన ఈ ఒప్పందం పదేళ్ల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా హెగ్సెత్ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' ద్వారా స్పందిస్తూ, పదేళ్ల రక్షణ ఒప్పందంపై సంతకం చేయడానికి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశం కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.

వివరాలు 2లో..

## ఆయుర్వేద దగ్గు మందుతో 5 నెలల చిన్నారి మృతి

- మధ్యప్రదేశ్‌లో కలకలం
- ఆయుర్వేద సిరప్ వాడిన కొద్ది గంటల్లోనే విషమించిన ఆరోగ్యం
- సంబంధిత మెడికల్ షాపును సీల్ చేసిన అధికారులు
- సిరప్ నమూనాలను ల్యాబ్‌కు పంపిన ఆరోగ్య శాఖ
- ఇటీవలే 24 మంది చిన్నారులు మరణించిన ఘటన మరవకముందే ఈ దారుణం
- చిన్నారుల మందుల అమ్మకాలపై మరోసారి భద్రతా ప్రశ్నలు



వివరాలు 2లో..

## ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

- తమిళనాడులో బీహారీ కార్మికులను డీఎంకే వేధిస్తోందన్న మోదీ
- ప్రధాని వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన సీఎం స్టాలిన్
- రాష్ట్రాల మధ్య విరోధం సృష్టించే చిల్లర రాజకీయాలు మానుకోవాలని హితవు

పెన్ పవర్ డెస్క్:తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వం బీహార్ వలస కార్మికులను వేధిస్తోందంటూ ప్రధాని మోదీ చేసిన ఆరోపణలు రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

వివరాలు 2లో..



## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

- ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇటీవల నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు
- కొనసాగించేందుకు అంగీకరించిన యాజమాన్యాలు
- ప్రభుత్వంతో జరిగిన చర్చలు విజయవంతం
- బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చిన సర్కార్
- కొద్దిరోజులుగా తీవ్ర ఇబ్బందులు పడిన రోగులు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి.గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు

వివరాలు 2లో..

## నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు... నేడు లండన్ వెళుతున్న సీఎం చంద్రబాబు

- అర్ధాంగితో కలిసి సీఎం చంద్రబాబు యూకే పర్యటన
- నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు
- డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్, గోల్డెన్ పీకాక్ అవార్డులు అందుకోనున్న భువనేశ్వరి
- నవంబర్ 4న లండన్‌లో అవార్డుల ప్రదానోత్సవం
- పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి
- నవంబర్ 6న తిరిగి రానున్న చంద్రబాబు దంపతులు



వివరాలు 2లో..

## వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

### భౌతికంగా హాజరుకావాల్సిందేనని ఆదేశం



- నవంబర్ 3న భౌతికంగా హాజరు కావాలని కఠిన ఆదేశాలు
- వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న విజ్ఞప్తి తిరస్కరణ
- కోర్టు ఆదేశాలను అధికారులు పట్టించుకోవడం లేదన్న ధర్మాసనం
- కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయకపోవడంపై తీవ్ర అసహనం
- పశ్చిమ బెంగాల్, తెలంగాణ సీఎస్‌లకు మాత్రం మినహాయింపు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# మన ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారు..
# జగన్ ఆరా.. రీజనిన్ ఇదే...!

ఇప్పటి వరకు లేని విధంగా మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ తాజాగా ఎమ్మెల్సీల గురించి ఆరా తీసి నట్టు తెలిసింది. "మనోళ్లు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు?" అని కీలక మాజీ సలహాదారు ను అడిగి తెలుసుకున్నట్టు అత్యంత విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం అందింది. అంతేకాదు.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీల పనితీరును కూడా తెలుసుకున్నట్టు తెలిసింది. వారు ఎక్కడున్నారు? ఏం చేస్తున్నారు ? అనే విషయాలపై కీలక నేత నుంచి సమాచారం తెప్పించుకున్నారని అంటున్నారు.

**ఎందుకు..?**

నిజానికి ఇప్పటి వరకు ఎమ్మెల్యేల గురించి మాత్రమే జగన్ అడపా దడపా ప్రశ్నించేవారు. అంతకు మించి ఎమ్మెల్సీలపై ఆయన ఎప్పుడు దృష్టి పెట్టింది లేదు. వారు ఎక్కడున్నా.. ఏం చేస్తున్నా కూడా.. పెద్దగా స్పందించేవారు కాదు. ఈ క్రమంలోనే పలువురు ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కొందరు అధికార పార్టీ టీడీపీలో చేరగా.. మరికొందరు ఇతర పార్టీలో చేరారు. అయినప్పటికీ.. జగన్ వారి గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. కనీసం వారికి సంబంధించి అంశాలపై ఎప్పుడూ మాట్లాడలేదు. కానీ. తొలిసారి.. ఎమ్మెల్సీల విషయాన్ని జగన్ ప్రస్తావించడం.. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీలు ఏం చేస్తున్నారంటూ.. ఆరా తీయడం వంటివి ఆసక్తిగా మారింది. దీనికి ప్రధాన కారణం.. మండలిలో వైసీపీ బలాన్ని తగ్గించే విధంగా రాజకీయ వ్యూహాలు తెరమీదికి వస్తున్నాయని కొన్నాళ్లుగా చర్చ సాగుతోంది. వైసీపీ ప్రస్తుతం మండలిలో పైచేయిగా ఉంది. ప్రభుత్వానికి ఇక్కడే ఇబ్బంది వస్తున్న విషయం తెలిసిందే. టీడీపీ నేత చంద్రయ్య కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చే బిల్లుకు కూడా ఇక్కడే అడ్డుకట్ట పడింది. అలానే.. ఇతర అంశాలపై కూడా వైసీపీ ఇక్కడే పోరాటం చేస్తోంది. దీంతో భవిష్యత్తులో తీసుకువచ్చే పలు బిల్లులకు వైసీపీ అడ్డు కట్ట వేయకుండా.. మండలిలో పైచేయి సాధించాలన్నది టీడీపీ వ్యూహం. రాజకీయంగా ఇలాంటివి కామనే. అయితే.. ప్రస్తుతం అసెంబ్లీలో ఎలానూ బలం లేనందున.. మండలిలో కూడా బలం పోతే.. ఇక, వైసీపీకి గుర్తింపు పెద్దగా ఉండదు. ఈ నేపథ్యంలోనే.. జగన్.. తమ ఎమ్మెల్సీల విషయాన్ని ఆరా తీశారని.. తాడేపల్లి వర్గాలు చెబుతున్నాయి. అయితే.. పార్టీ నుంచి బయటకు వచ్చే వారిని ఆపని సంస్కృతి కొనసాగుతున్న వైసీపీలో ఇప్పుడు ఇలా చర్చించడం.. ఆరా తీయడం ఆసక్తిగా మారింది.

# ఆయుర్వేద దగ్గు మందుతో
# 5 నెలల చిన్నారి మృతి

మధ్యప్రదేశ్‌లో దగ్గు మందుల మరణాల పరంపర కొనసాగుతూనే ఉంది. ఇటీవల నకిలీ సిరప్‌లతో 24 మంది చిన్నారులు మరణించిన ఘటన మరవకముందే, ఇప్పుడు ఓ ఆయుర్వేద దగ్గు మందు 5 నెలల శిశువు ప్రాణాలను బలిగొంది. చింధ్వాడా జిల్లాలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. అధికారులు వెంటనే స్పందించి, మందు అమ్మిన దుకాణాన్ని మూసివేశారు.

**అసలేం జరిగింది?**

చింధ్వాడా జిల్లా బిచ్వా గ్రామానికి చెందిన సందీప్ మినోట్ కుమార్తె 5 నెలల రూహీకి దగ్గు, జలుబు చేసింది. దీంతో వారు అక్టోబర్ 27న స్థానికంగా ఉన్న ఆక్సిజన్ మెడికల్ స్టోర్‌లో ఓ ఆయుర్వేద దగ్గు సిరప్‌ను కొనుగోలు చేశారు. దుకాణదారుడి సలహా మేరకు పాపకు ఆ మందు పట్టించారు. అయితే, కొద్ది గంటల్లోనే చిన్నారి ఆరోగ్యం విషమించింది. "పాపకు శ్వాస ఆడలేదు, వెంటనే ఊపిరి ఆగిపోయింది" అని తండ్రి సందీప్ కన్నీటిపర్యంతమయ్యారు.వెంటనే పాపను స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా, తెల్లవారుజామున 4:30 గంటలకు శిశువు అప్పటికే మరణించిందని వైద్యులు ధృవీకరించారు.

**అధికారుల చర్యలు**

ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. సిరప్ అమ్మిన మెడికల్ స్టోర్‌ను సీల్ చేసి, మిగిలిన స్టాక్‌ను స్వాధీనం చేసుకున్నారు. సిరప్ నమూనాలను పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ల్యాబొరేటరీకి పంపించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బిచ్వా పోలీసులు కేసు నమోదు చేశారు. "జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి నేతృత్వంలో దర్యాప్తు జరుగుతోంది. పోస్ట్‌మార్టం నివేదిక వచ్చాకే మరణానికి కచ్చితమైన కారణం తెలుస్తుంది" అని జిల్లా కలెక్టర్ హరేంద్ర నారాయణ్ తెలిపారు.ఏడాది లోపు పిల్లలకు వైద్యుని సిఫార్సు లేకుండా దగ్గు మందులు అమ్మకూడదన్న నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా గుర్తించారు. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం కింద ఈ కేసును విచారిస్తున్నారు.

**వీడని విషాదాలు**

కొన్ని వారాల క్రితమే బేతూల్, చింధ్వాడా జిల్లాల్లో 'కొల్డ్రిఫ్' అనే నకిలీ దగ్గు మందు కారణంగా 24 మంది చిన్నారులు మరణించారు. ఇప్పుడు ఆయుర్వేద సిరప్ సైతం అనుమానాల నీడలోకి రావడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మధ్యప్రదేశ్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలు దేశంలో ఔషధాల నాణ్యత, నియంత్రణ వ్యవస్థలపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

# 'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష.. ఏ టెస్టుకైనా సిద్ధం

- మొదటి పేజి తరువాయి

తనను ఓ కేసులో ఇరికించి పార్టీని దెబ్బతీయాలని చూస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు.

జోగి రమేశ్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో నారా వారి సారా దందాను ఇబ్రహీంపట్నం కేంద్రానికి వెళ్లి మరీ ప్రజల ముందు ఉంచాను. అప్పటి నుంచే నాపై కుట్రలు మొదలుపెట్టారు. ఈ అంశాన్ని రాజకీయంగా పక్కదారి పట్టించేందుకే నన్ను లక్ష్యంగా చేసుకున్నారు. చంద్రబాబు, లోకేశ్ నన్ను బద్నాం చేసి, వైసీపీని డ్యామేజ్ చేయాలని దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు" అని విమర్శించారు.

ఈ క్రమంలో తాను ఏ విచారణకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. "లై డిటెక్టర్ టెస్టుకు, సీబీఐ విచారణకు, చివరికి నార్కో టెస్టుకైనా నేను సిద్ధం. తిరుమల వెంకన్న సన్నిధిలో ప్రమాణం చేస్తానని చెప్పాను. విజయవాడ దుర్గమ్మ వద్ద నా కుటుంబంతో సహా ప్రమాణం చేశాను. అయినా ఎవరూ స్పందించడం లేదు" అని జోగి రమేశ్ తెలిపారు. చంద్రబాబు తన హృదయాన్ని, వ్యక్తిత్వాన్ని గాయపరిచారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కేసు రిమాండ్ రిపోర్ట్‌లో తన పేరు లేనప్పటికీ, ఫేక్ వాట్సాప్ చాట్‌లు, వీడియోలను సృష్టించి తనపై బురద జల్లుతున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేశానని తెలిపారు.

తనకు జనార్దన్ అనే వ్యక్తితో ఎలాంటి సంబంధం లేదని తేల్చిచెప్పారు. "ఏ తప్పు చేయని జోగి రమేశ్ మీకు దొరికాడా? చంద్రబాబు, లోకేశ్ ఎల్లకాలం అధికారంలో ఉండరు. ఏదో ఒకరోజు చట్టం ముందు సమాధానం చెప్పాల్సి వస్తుంది" అని హెచ్చరించారు. ఈ కేసులో సిట్ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిజాయతీగా విచారణ జరపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వీధి కుక్కల కేసు: రాష్ట్రాల సీఎస్‌లపై సుప్రీంకోర్టు ఆగ్రహం..

వీధి కుక్కల నియంత్రణ కేసులో పలు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శుల (సీఎస్‌లు) తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాలను పాటించని సీఎస్‌లు నవంబర్ 3న జరిగే విచారణకు భౌతికంగా హాజరు కావాల్సిందేనని స్పష్టం చేసింది. వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలన్న సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విజ్ఞప్తిని ధర్మాసనం తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా శుక్రవారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ముందు ప్రస్తావించారు. సదరు సీఎస్‌లను వర్చువల్‌గా హాజరయ్యేందుకు అనుమతించాలని కోరారు. దీనిపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. "కంప్లయన్స్ అఫిడవిట్ దాఖలు చేయమని మేము ఆదేశిస్తే, వాళ్లు నిద్రపోతున్నారు. కోర్టు ఆదేశాల పట్ల ఏమాత్రం గౌరవం లేదు. సరే, అయితే వాళ్లనే రానివ్వండి" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వీధి కుక్కల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ఆగస్టు 22న ఇచ్చిన ఆదేశాల మేరకు కంప్లయన్స్ అఫిడవిట్లు దాఖలు చేయనందున, పశ్చిమ బెంగాల్, తెలంగాణ మినహా అన్ని రాష్ట్రాల సీఎస్‌లు నవంబర్ 3న తమ ముందు హాజరు కావాలని సుప్రీంకోర్టు అక్టోబర్ 27న ఆదేశించిన విషయం తెలిసిందే.

ఆగస్టు 22న సుప్రీంకోర్టు ఈ కేసు పరిధిని ఢిల్లీ–ఎన్‌సీఆర్ నుంచి దేశవ్యాప్తంగా విస్తరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు అవసరమైన వనరుల (డాగ్ పౌండ్స్, పశు వైద్యులు, కుక్కలను పట్టే సిబ్బంది, వాహనాలు, బోనులు) పూర్తి గణాంకాలతో అఫిడవిట్లు దాఖలు చేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల

మున్సిపల్ అధికారులను ఆదేశించింది. ఏబీసీ నిబంధనలు దేశమంతటా ఒకేలా వర్తిస్తాయని పేర్కొంటూ రాష్ట్రాలను ఈ కేసులో ప్రతివాదులుగా చేర్చింది. ఢిల్లీలో వీధి కుక్కల కాటు వల్ల చిన్నారులు రేబిస్ బారిన పడుతున్నారంటూ వచ్చిన మీడియా కథనాల ఆధారంగా సుప్రీంకోర్టు జూలై 28న ఈ కేసును సుమోటోగా స్వీకరించి విచారణ జరుపుతోంది.

# నారా భువనేశ్వరికి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు...
# నేడు లండన్ వెళుతున్న సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యక్తిగత పర్యటన నిమిత్తం యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) వెళ్లనున్నారు. తన అర్ధాంగి, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరితో కలిసి ఆయన శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి లండన్‌కు బయల్దేరనున్నారు. ఈ పర్యటనలో భాగంగా లండన్‌లో జరిగే కార్యక్రమంలో నారా భువనేశ్వరి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకోనున్నారు.నవంబర్ 4న లండన్‌లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ (%×ాణ%) సంస్థ ఓ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ వేదికపై నారా భువనేశ్వరి రెండు కీలక పురస్కారాలను స్వీకరించనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ, సామాజిక సాధికారతకు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఆమెను 'డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్–2025' అవార్డుకు ఎంపిక చేశారు. అలాగే, 'ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు లభించిన 'గోల్డెన్ పీకాక్' అవార్డును కూడా ఎండీ హోదాలో ఆమె అందుకోనున్నారు.గతంలో ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును భారత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, పారిశ్రామికవేత్తలు గోపీచంద్ హిందూజా, రాజశ్రీ బిర్లా, దిలీప్ సంఘ్వీ, దుబాయ్ ఎలక్ట్రిసిటీ, వాటర్ అథారిటీ ఎండీ సయీద్ మహ్మద్, హీరో ఎంటర్ ప్రైజెస్, గోయెంకా గ్రూప్ సంస్థల చైర్మన్ సంజీవ్ గోయెంకా వంటి దిగ్గజ వ్యక్తులు వంటి ప్రముఖులు అందుకున్నారు. ఇప్పుడు ఆ గౌరవం భువనేశ్వరికి దక్కడం విశేషం.ఈ పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు పలువురు పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో కూడా సమావేశం కానున్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానించనున్నారు. తమ పర్యటనను ముగించుకుని చంద్రబాబు దంపతులు నవంబర్ 6న తిరిగి రాష్ట్రానికి రానున్నారు.

# డీప్‌ఫేక్‌పై ఆందోళన వ్యక్తం చేసిన చిరంజీవి

- మొదటి పేజి తరువాయి

తీసుకురావాలని, లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా తెలంగాణ పోలీసులు ఈరోజు హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి.. డీజీపీ శివధర్ రెడ్డి, హైదరాబాద్ సీపీ సజ్జనర్‌తో కలిసి 2కే రన్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, డీప్‌ఫేక్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు."డీప్‌ఫేక్ అనేది చాలా ప్రమాదకరమైనది. నా ఫొటోలను మార్ఫింగ్ చేసిన విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు వెంటనే స్పందించి చర్యలు తీసుకున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్ ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకున్నారు. ఈ కేసును సీపీ స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. తెలంగాణ పోలీసు వ్యవస్థ చాలా బలంగా ఉంది. ప్రజలకు వారు అండగా నిలుస్తున్నారు" అని చిరంజీవి తెలిపారు.

పెరుగుతున్న టెక్నాలజీని ఆహ్వానించాలని, అయితే దానితో పాటు వచ్చే ముప్పుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. "డీప్‌ఫేక్, సైబర్ నేరాలకు ఎవరూ భయపడాల్సిన పనిలేదు. ధైర్యంగా పోలీసులను ఆశ్రయించండి. ప్రభుత్వాలు ఈ సమస్యపై దృష్టి సారించి కఠినమైన చట్టాలు రూపొందించాలి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.అంతకుముందు

మాట్లాడుతూ, 560 సంస్థానాలను ఏకం చేసి దేశానికి 'వన్ నేషన్' అనే గొప్ప వరాన్ని అందించిన మహనీయుడు సర్దార్ పటేల్ అని చిరంజీవి కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, దార్శనికత అందరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించినందుకు పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోదీ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు

- మొదటి పేజి తరువాయి

ప్రధాని తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ ఘాటుగా బదులిచ్చారు.

బీహార్‌లో జరిగిన ఓ ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో పనిచేస్తున్న బీహారీ కార్మికులను డీఎంకే ప్రభుత్వం అవమానిస్తోందని, వారిపై వేధింపులకు పాల్పడుతోందని ఆరోపించారు. ఈ నేపథ్యంలో, ప్రధాని వ్యాఖ్యలను ఖండిస్తూ సీఎం స్టాలిన్ 'ఎక్స్' వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు."ఒక తమిళుడిగా ప్రధాని మోదీని నేను వినయంగా కోరుతున్నాను. ఆయన దేశ ప్రజలందరికీ ప్రధాని అనే గౌరవప్రదమైన స్థానంలో ఉన్నారనే విషయాన్ని తరచుగా మర్చిపోతున్నారేమో అని బాధగా ఉంది. ఇలాంటి ప్రకటనలతో తన పదవికి ఉన్న గౌరవాన్ని కోల్పోవద్దు" అని స్టాలిన్ పేర్కొన్నారు. బీజేపీ సభ్యులు కేవలం ఎన్నికల రాజకీయాల కోసం ఒడిశా, బీహార్ అంటూ తమిళులపై తమ ద్వేషాన్ని ప్రదర్శిస్తున్నారని, ఒక ముఖ్యమంత్రిగా ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

హిందువులు, ముస్లింల మధ్య శత్రుత్వం పెంచినట్లే, ఇప్పుడు తమిళులు, బీహార్ ప్రజల మధ్య విరోధం సృష్టించేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని స్టాలిన్ విమర్శించారు. "ఇటువంటి చిల్లర రాజకీయ పద్ధతులు మానుకుని, దయచేసి దేశ సంక్షేమంపై దృష్టి పెట్టండి" అని ప్రధానికి, బీజేపీ నేతలకు ఆయన హితవు పలికారు. ప్రధాని వ్యాఖ్యలతో దక్షిణాది రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి

# అమెరికా–భారత్ మధ్య కీలక రక్షణ ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

ఇది ఇరు దేశాల రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని ఆయన అన్నారు. సమన్వయం, సమాచారంతో పాటు సహకారాన్ని మరింతగా పెంచుకుంటామని, తమ రక్షణ సంబంధాలు మరింత బలంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.

# అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా పూర్తి చేయాల్సిందే

- మొదటి పేజి తరువాయి

తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు.

**రైతులకు ఇబ్బందులు రానీయొద్దు**

రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలతో పాటు రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతికి 'వరల్డ్ క్లాస్ సిటీ' లుక్ రావాలంటే ఆకాశహర్మ్యాలు (హైరైజ్ బిల్డింగులు) అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం.. ప్రధాని మోదీ హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు."2014కు ముందు దేశంలోని అనేక ప్రాంతాల్లో నక్సలైట్లు సమాంతర పాలన సాగించారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేస్తుంటే, నాటి ప్రభుత్వాలు నిస్సహాయంగా చూశాయి. మేము అర్బన్ నక్సల్స్‌పై కఠినంగా వ్యవహరించాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో 125 జిల్లాల్లో ఉన్న నక్సల్స్ ప్రభావం ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైంది" అని మోదీ వివరించారు.

చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.భిన్నత్వంలో ఏకత్వం అనే పటేల్ సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. "ఐక్య భారతదేశంలో విభిన్న ఆలోచనలను గౌరవించాలి. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ హృదయాల్లో భేదాలు ఉండకూడదు" అని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, హాజరైన వారితో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 2014 నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.

# ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం

- మొదటి పేజి తరువాయి

నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు.ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

# కుంచనపల్లి కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయ పునఃనిర్మాణానికి మంత్రి లోకేశ్ శంకుస్థాపన

- మొదటి పేజి తరువాయి

గ్రామ స్థులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు బాణసంచా మోతలు, పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య మంత్రి లోకేశ్ ఆలయ పునఃనిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శంకుస్థాపన చేసిన ఆయన, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత ధాన్యాదివాసంలో ఉన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, గ్రామస్తులతో కలిసి ఫోటోలు దిగారు.ఈ శంకుస్థాపన మహోత్సవంలో పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావుతో పాటు పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను కలిసిన తెలికిచెర్ల నాయకులు



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 31** :రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ ను నల్లజర్ల మండలం తెలికిచెర్ల గ్రామానికి చెందిన నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఆ గ్రామ సర్పంచ్ బండి చిన్న నాగరాజు (చిట్టి),జనసేన సీనియర్ నాయకులు రుద్ర శ్రీనివాస్ లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.వారి కొద్దిసేపు మంత్రితో ముచ్చటించారు.నియోజకవర్గంలోని జనసేన పార్టీ స్థితిగతులు ప్రజల సమస్యలు తదితర విషయాలపై చర్చించినట్లు నాగరాజు,శ్రీనివాస్ లుతెలిపారు.


# పెన్ పవర్

## ఉభయ గోదావరి

కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు


## ఉత్తమ సేవలందించిన ఎలక్ట్రికల్ ఏ.ఈ. సూర్యనారాయణను సత్కరించిన ఎమ్మెల్యే.



**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 31**: ఇటీవల మొంథా తుఫాను తీరం దాటి వాయుగుండం గా మారడంతో మండలంలో వర్షంతో పాటు బలమైన ఈదురు గాలు లు వీచాయి. దీంతో అనేక వృక్షాలు నేల కూలడం, విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. తుఫాన్ కాలంలో విద్యుత్ శాఖ ఏ ఈ సూర్యనారాయణ తమ సిబ్బందితో కలిసి రేయింబవళ్లు శ్రమించి విద్యుత్తును పునరుద్ధ రించారు. ఈ మేరకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ తమ కార్యాలయంలో ఏలేశ్వరం విద్యుత్ సబ్ స్టేషన్ ఏఈ సూర్యనారాయణను అభినందించి, సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో విద్యుత్తు శాఖ అధికారులు పనితీరుపై ఎమ్మెల్యే ప్రశంసలు కురిపించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ శాఖ అధికారులు వెంటనే విద్యుత్ సరఫరాను పునరుద్ధరించడం వెనుక డిపార్ట్మెంట్ సేవలు కొనియాడదగినవి వన్నారు. తుఫాను ప్రభావంతో ప్రజలందరూ ఇంటిలో ఉండాలని ప్రభుత్వం హెచ్చరించదని, కానీ తమ ఉద్యోగ నిబద్ధతతో విద్యుత్ శాఖ అధికారులు ప్రతిక్షణం ప్రాణాలకు తెగించి విధులు నిర్వర్తించిన తీరు అభినందన దగ్గది అన్నారు. ఏలేశ్వరం ఎలక్ట్రికల్ ఏఈ సూర్యనారాయణ సేవలను ప్రజలు అందరూ ప్రశంసిస్తున్నారు అని ఎమ్మెల్యే అన్నారు.







# గత గనుడు చేతిలోనే ఘనులు.

### కొండలు కనుమరుగు.

**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 31.**

రౌతులపూడి మండలంలో కోట్లు కురిపించే కొండలను పిండి చేసేందుకు మైనింగ్ మాఫియా ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గతంలో వైసీపీ నేతలతో అంటకాగిన మైనింగ్ మాఫియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గనులను మింగి ఘనుడు తో ప్లేటు ఫిరాయించింది. గతంలో జరిమానా చెల్లించని కారణంగా మూతపడిన పలు నల్లరాయి క్వారీలను మళ్లీ తెరిపించేందుకు ప్రయత్నిస్తున్నది. ఇందుకు మండలంలో కూటమి నేతల్లో ముఖ్యులతో చర్చలు జరుపుతోంది.

మైనింగ్ అక్రమాలపై అప్పట్లో అందిన ఫిర్యాదులపై స్పందించి నిబంధనలు ఉల్లంఘించి, అనుమతులు లేకుండా నడుపుతున్న ఎస్ పైడిపాల, ములగపూడి,తిరుపతమ్మ పేట 13 క్వారీలను గుర్తించి అధికారులు మూయించారు .మండలంలో మూతపడిన పలు నల్లరాయి క్వారీలను తిరిగి తెరిపించేందుకు మైనింగ్ మాఫియా రంగంలోకి దిగింది. ప్రధానంగా మండలంలోని ఎస్ పైడిపాల ములగపూడి కొండలపై వీరి కన్ను పడింది. వీటిని గనులను మింగిన ఘనుడు సహకారంతో మైనింగ్ శాఖ లీజుకు ఇస్తుంది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గనుల శాఖాధికారులు మైనింగ్ మాఫియాను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు నల్లరాయి క్వారీల ద్వారా దండుకొనే పనిలో పడ్డారు. గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో మైనింగ్ మాఫియా కనుసన్నల్లోనే నల్లరాయి క్వారీల్లో తవ్వకాలు జరిగాయి. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు వరకు ఈ క్వారీలను నిర్వహించేవాడు.2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం ఓడిపోయి ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కానీ పరిస్థితి ఘనుడు చేతిలోనే భిన్నంగా ఉంది. గతంలో స్థానికులతో కలిసి వైసీపీ నాయకులు క్వారీల నిర్వహణపై ఆధిపత్యం ఎలా చెలాయించారో అదేవిధంగా కొందరు కూటమి నాయకులు కూడా నల్లరాయి క్వారీల నిర్వాహకులతో బేరసారాలకు దిగినట్టు ప్రచారం జరుగుతోంది. గతంలో మూతపడిన 13 క్వారీలను లీజులు ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా తెరిపించి కొండలను కొల్లగొట్టేందుకు చాపకింద నీరులా ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గతంలో వైసీపీ తరుపున క్వారీలను నడిపిన మాఫియాతో లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని గ్రామాల్లో మూతపడిన క్వారీల వివరాలను ఇప్పటికే సేకరించినట్టు సమాచారం. మూతపడిన క్వారీలను మళ్లీ తెరిపించేందుకు గ్రామస్థులతో మైనింగ్ మాఫియా బేరసారాలు సాగిస్తున్నది. దీనికి కూటమికి చెందిన కొందరు నేతలు తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నట్టు తెలుస్తోంది.అనుమతి లేని క్వారీల కారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తరచూ అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా పట్టించుకొనేవారే కరువయ్యారు. గ్రామాలు, జనావాసాలకు రెండు కిలోమీటర్ల పరిధిలో ఎటువంటి మైనింగ్‌కు అనుమతి ఇవ్వరాదని 2003 డిసెంబరు 12న సుప్రీంకోర్టు స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నిబంధన అమలుకు నోచుకోవడం లేదు. గ్రామాల్లో నల్లరాయి క్వారీలున్న ప్రదేశాల్లో ఎటువంటి అనుమతులు పొందకుండానే నిబంధనలకు విరుద్ధంగా బ్లాస్టింగ్‌లు నిర్వహిస్తున్నారు. సమీపంలో గృహాల గోడలు బీటలు వారుతున్నాయి. పలువురు మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి. అనధికార బ్లాస్టింగ్స్ కారణంగా ఇళ్లపై రాళ్లు ఎగిరి పడుతుండడంతో ప్రజలు భయభ్రాంతులకు లోనవుతున్నారు. వాయు, నీటి కాలుష్యం వల్ల ప్రజలు అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. క్వారీల నుంచి ఎగిరే దుమ్ము, ధూళికి అనేకమంది ఊపిరితిత్తులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులుగా మారుతున్నారు. గ్రామస్థులను నయానో భయానో లొంగదీసుకొని పర్యావరణ అనుమతులు మాఫియాకు కట్టబెట్టేందుకు అధికారులు సైతం ప్రయత్నాలు చేసి, పరోక్షంగా తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నారు. ఇప్పటికైనా అనుమతి లేని అనధికార క్వారీల నిర్వాహకుల ఆగడాలకు చెక్ పెట్టాల్సిన అవసరం ఎంతైనా వుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం...



- **నష్టపోయిన రైతులకు భరోసా-ఎమ్మెల్యే శిరీష..**
- **గ్రామాల పరిశీలనలో అధికారులకు ఆదేశాలు..**

**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్31:**మొంథా తుఫాను వల్ల నష్టపోయిన బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని రంపచోడవరం ఎమ్మెల్యే మరియు రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీష దేవి భరోసా ఇచ్చారు.మండలంలో మొంథా తుఫాను కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రాంతాలను ఆమె శుక్రవారం పరిశీలించారు.మండల పార్టీ అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఆధ్వర్యంలో ఆమె పలు గ్రామాలను సందర్శించారు.పెద్దభీంపల్లిలో మినుము పంటలు నష్టపోయిన ప్రగడ దిగేశ్వరరావు,గేదెల సుబ్బారావు పంట పొలాల్లోకి వెళ్లి స్వయంగా పరిస్థితిని తెలుసుకున్నారు.అలాగే ఇందుకూరుపేటలో కొత్తపల్లి వీరభద్రం,కొత్తపల్లి చిత్తబ్బాయి,పోతుల గంగాజలంల పంటలను పరిశీలించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ఎలాంటి తారతమ్యం లేకుండా పరిహారం అందేలా చూస్తాను.రైతులకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి చేస్తాను.ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.వైద్య సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలి అని సూచించారు.అలాగే గ్రామాల్లో పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని,సహాయక చర్యల్లో కూటమి నాయకులు ముందువరుసలో ఉండాలని ఆమె అధికారులకు ఆదేశించారు.స్థానిక ప్రజలు వివిధ సమస్యలను వివరించగా,వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు,ఏ.ఎం.సీ డైరెక్టర్ జొన్నల రాంబాబు,మండల తెలుగు యువత నాయకులు జొన్నల శ్రీనివాస్ కుమార్,దాకారపు సత్యనారాయణ,మహిళా నాయకులు కె. పోచమ్మ,మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,.మాజీ మండల అధ్యక్షులు మధుసూదనరావు,తైలం గంగాధర్,రైతు విభాగం అధ్యక్షుడు సారపు రాంబాబు,బీసీ విభాగం అధ్యక్షుడు ముచ్చు త్రిమూర్తులు,అడబాల వీరభద్రం,ఈత శివాజీ,చంద్రకుమార్(పండు) సిద్ధ వాసు, పాలపాటి నాగేశ్వరరావు,కొమరం రామకృష్ణ,కాంచెట్టి శ్రీను,జనసేన పార్టీ మండల అధ్యక్షులు శారపు రాయుడు,బీజేపీ మండల అధ్యక్షులు కారం తమ్మన్న దొర, తహసీల్దార్ సత్యనారాయణ,ఎంపీడీఓ ఎస్.సాల్మన్ రాజు,వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ ఎఫెక్ట్

### మూడు హెక్టార్లలో అరటికు నష్టం

**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబరు 31:** మొంథా తుఫాన్ ఎఫెక్ట్ తో జగ్గంపేట మండలంలో పంటలకు నష్టం వాటిల్లింది. జగ్గంపేట మండలంలో అరటి పంటకు మూడు హెక్టార్లలో నష్టం వాటిల్లినట్లు ఉద్యానవన శాఖాధికారిణి శ్రీవల్లి తెలిపారు. అరటి మూడు హెక్టార్లు, బొప్పాయి పంటకు అర ఎకరం నష్టం వాటిల్లిందన్నాందన్నారు. మండ %ఎ%లంలోని అన్ని గ్రామాల్లో పంటలు పరిశీలించామన్నారు. పంటలు కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాలని రైతులకు పలు సూచనలు చేశామన్నారు.



# స్వదేశీ వస్తువులే ముద్దు విదేశీ వస్తువులు వద్దు






* రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపు
* జూనియర్ కళాశాల అభివృద్ధికి కంబాల లక్ష రూపాయలు విరాళం

**గోకవరం, పెన్ పవర్,అక్టోబర్ 31:** దేశ ఆర్థిక అభివృద్ధికి ప్రతి ఒక్కరు స్వదేశీ వస్తువులనే వాడాలని, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ అనే కార్యక్రమం గురించి స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరగా, స్పందించిన కంబాల లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడాలన్నారు. విదేశీ వస్తువులు వాడటం వల్ల ఆయా దేశాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. సాఫ్ట్ డ్రిక్స్ తాగడం మానుకోవాలని అందులో విషపూరిత పదార్థాలు ఉన్నాయని అన్నారు. మజ్జిగ, కొబ్బరి నీళ్ళు తాగడం అలవాటు చేసుకోవాలని, ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిదని సూచించారు. స్వదేశీ వస్తువులు వాడకం ద్వారా స్థానికంగా ఉండే వ్యాపారస్తులు కార్మికులు, పరిశ్రమలు అభివృద్ధి చెంది, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. విద్యార్థులు ప్రతిరోజు సరి కొత్తగా ఆలోచించే విధానాన్ని అవలంబించుకోవాలని తద్వారా మానసిక వికాసం, ఆత్మస్థైర్యం పెంపొందించుకోవచ్చు అన్నారు. నిన్న మనం ఏంటి, ఈ రోజు ఏంటి, రేపు మనం ఎలా ఉండాలి అని ఆలోచిస్తూ మన ఎదుగుదలను ఎప్పటికప్పుడు అభివృద్ధి పరచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ వాటి ఉపయోగాలను తెలియజేస్తామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారన్నారు. పదోవ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను ఐదోవ స్థానంలోకి తీసుకు వచ్చి, మూడోవ స్థానానికి పరుగులు పెట్టిస్తున్నారని కంబాల వివరించారు. ఈ రోజు మన దేశ రక్షణ వ్యవస్థ ప్రతిష్టాత్మకంగా ఉందంటే నరేంద్ర మోడీయే కారణమన్నారు. ఆయన పాలనలో మన దేశం సురక్షితంగా ఉందన్నారు. అనంతరం ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ స్టిక్కర్లు పంపిణీ చేశారు. అనంతరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం నుంచి దేవిచౌక్ వరకు స్వదేశీ వస్తువులనే వాడాలనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, అధ్యాపకులు ,రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మణికంఠ, మళ్ల అధిశేషు, గని రాజు, దుర్గారావు, మందపాటి సతీష్, నందూరి దుర్గారావు, పలకం శెట్టి శ్రీను, కేబుల్ రాజు కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం





* అమలాపురం ఏరియా హాస్పిటల్ -సహృదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో
* రక్తదానం చేసిన కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీరా.

**రావులపాలెం,పెన్ పవర్ అక్టోబర్ 31:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం రావులపాలెం మల్లిడి కనికి రెడ్డి కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరాన్ని అమలాపురం ఏరియా హాస్పిటల్, సహృదయ ఫౌండేషన్ సంయుక్తంగా ఏర్పాటు చేయగా, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, సేవా సంస్థ ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాసరావు, కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఎస్పీ సుంకర మురళీమోహన్, రావులపాలెం పట్టణ సీఐ ఎం.శేఖర్ బాబు, రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ హాజరయ్యారు.రక్తదానం చేసిన పోలీస్ సిబ్బందిని, యువతను ఎస్పీ రాహుల్ మీనా ప్రశంసించారు. ఆయన మాట్లాడుతూ ౦

"పోలీసు అమరవీరులు ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి త్యాగం మనందరికీ ఆదర్శం. రక్తదానం మనిషి చేయగలిగే అత్యుత్తమ సేవలలో ఒకటి. ఈ సేవలో పాల్గొనడం ద్వారా అమరవీరుల త్యాగానికి నిజమైన నివాళి అర్పించినట్టే అవుతుంది" అన్నారు.ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ౦

"ప్రజల రక్షణ కోసం కష్టపడే పోలీసు సిబ్బంది దేశానికి వెన్నెముక లాంటివారు. వారిని స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని" పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పోలీసు సిబ్బంది, సచివాలయం మహిళా పోలీసులు, స్థానిక యువత, సేవా సంస్థ సభ్యులు రక్తదానంలో పాల్గొన్నారు. మొత్తం 200వందల యూనిట్లు రక్తాన్ని సేకరించామని సహృదయ బ్లడ్ బ్యాంక్ వారు తెలిపారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపుగా సర్టిఫికెట్లు అందజేశారు.

సహృదయ ఫౌండేషన్ ప్రతినిది పైడ రాజేష్ మాట్లాడుతూ ౦

"రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలు రక్షించవచ్చు. సమాజంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం అని తెలిపారు.ఇంత దిగ్విజయంగా జరగడానికి సహాయపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన రావులపాలెం పట్టణం సీఐ ఎం శేఖర్ బాబు వారి సిబ్బంది.





# తుఫాను బాధితులకు బియ్యం, నిత్యవసరాలు పంపిణీ.

**తుఫాను బాధితులను కూటమి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుంది.**

**ఆర్డిఓ అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం.**





**కె గంగవరం పెన్ పవర్ అక్టోబర్ 31:** ప్రకృతి విపత్తు సమయాలలో బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రామచంద్రపురం ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు పేర్కొన్నారు. మొ%శీ%తా తుఫాన్ పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న బాధితులకు ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యంలు శుక్రవారం బియ్యం, నిత్యాసర వస్తువులు పంపిణీ చేశారు.కె గంగవరం మండలంలోని దంగేరు, కోటిపల్లి గ్రామాల్లోని తుఫాను బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. బాధితులకు 25 కేజీల బియ్యం, మత్స్యకారులకు, చేనేత కార్మికులకు 50 కేజీలు చొప్పున, అలాగే కేజీ కందిపప్పు, లీటర్ పామాయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు, కేజీ పంచదార తదితర నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ తుఫాను పునరావాస శిబిరాల్లో ఆశ్రయం పొందిన కుటుంబాలకు కూటమి ప్రభుత్వం బియ్యం,నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలని ఆదేశించింది అన్నారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాను వల్ల ఉపాధి కోల్పోయి పునరావాస కేంద్రాల్లో తలదాచుకున్న వారిని ఆదుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడు మానవతా దృక్పథంతో ఆలోచించి పేదలు ఇబ్బందులు పడకుండా బియ్యం, నిత్యవసరాలు పంపిణీకు ఆదేశించారన్నారు. సీఎం చంద్రబాబు అప్రమత్తత, అనుభవంతో తుఫాను వల్ల ఆస్తి, ప్రాణనాష్టం జరగకుండా కాపాడారని ప్రశంసించారు. అలాగే నియోజవర్గంలో తుఫాను కారణంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేందుకు మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషి చేస్తున్నారని, పంట నష్టం వివరాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారన్నారు. తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, పప్పుల మసేను వెంకన్న (రేవు శ్రీను),ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్,కె గంగవరం తాసిల్దార్ శ్రీరామ్, కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్,కోటిపల్లి సర్పంచ్ పెమ్మాడి బేబీ సత్తిబాబు,కర్రి చిట్టిబాబు,మత్స్యకార సొసైటీ అధ్యక్షులు ఓలేటి సుబ్రహ్మణ్యం, ఆయా గ్రామాల సర్పంచులు,పలువురు కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాన్ బాధితులకు ఆర్థిక సాయం - నిత్యావసర వస్తువుల పంపిణీ

* ఆత్రేయపురం పునరావాస కేంద్రంలో ఎమ్మెల్యే బండారు సత్యానందం రావు పంపిణీ







**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 31:** మొంథా తుఫాన్ కారణంగా ఇళ్లను కోల్పోయి పునరావాస కేంద్రాల్లో నివసిస్తున్న ప్రజలకు ఆర్థిక సహాయం నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం ఈరోజు ఆత్రేయపురం మండలం ఆత్రేయపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు, ప్రధాన అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు సహాయాన్ని అందజేశారు.మొత్తం 16 మంది తుఫాన్ బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయంగా ప్రతి కుటుంబానికి ఒకరు ఉంటే 1000, అంతకంటే ఎక్కువ కుటుంబ సభ్యులు ఉంటే 3000 చొప్పున నగదు సాయం చేశారు. అదనంగా, ప్రతి కుటుంబానికి నిత్యావసర వస్తువుల కిట్‌లో 25 కిలోల బియ్యం, 1 కిలో కంది పప్పు, 1 కిలో పంచదార, 1 లీటర్ ఆయిల్, 1 కిలో బంగాళాదుంపలు, 1 కిలో ఉల్లిపాయలు అందజేశారు.

అదేవిధంగా, 76 మంది మత్యకార కుటుంబాలకు ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం, 1 కిలో కంది పప్పు, 1 కిలో పంచదార, 1 లీటర్ ఆయిల్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యానందం మాట్లాడుతూ ౦

"మొందా తుఫాన్ వల్ల నష్టపోయిన ప్రతి కుటుంబం పట్ల ప్రభుత్వం సానుభూతితో ఉంది. పంట నష్టం గానీ, ఇల్లు కోల్పోవడం గానీ జరిగిన వారందరికీ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలు త్వరలోనే సురక్షితంగా తమ ఇళ్లకు చేరుకునేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి" అన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తపేట రెవెన్యూ డివిజనల్ అధికారి పి. శ్రీకర్, వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకట రాజు, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధారాజు, తహశీల్దార్ టి. రాజేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ యం. భాను, గ్రామ రెవెన్యూ అధికారులు, రేషన్ షాపు డీలర్లు పాల్గొన్నారు.

# చిర్రి చారిటబుల్ ట్రస్ట్ సహాయం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31 :** పాకల గూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి అనే మహిళ భర్తను కోల్పోయి ,ముగ్గురు చిన్నారుల బాధ్యతలను మోస్తూ తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి తెలుసుకుని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పందించారు. శుక్రవారం బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చిర్రి చారిటబుల్ ట్రస్ట్ నుండి తెల్లం స్వాతికి 30 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిర్రీ చారిటబుల్ ట్రస్టు పోలవరం నియోజకవర్గంలో ఇప్పటివరకు అనేక పేద కుటుంబాలకు, విద్యార్థులకు, రోగులకు, వృద్ధులకు అండగా నిలుస్తూ మానవత సేవలకు మారుపేరుగా మారిందని అన్నారు. ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఇబ్బందుల్లో ఉన్నవారిని తన సొంత కుటుంబ సభ్యుల ఆదరిస్తున్న ఎమ్మెల్యే బాలరాజు అందరికీ ఆదర్శం అని పలువురు ప్రశంసించారు.

# జీలుగుమిల్లిలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**జీలుగుమిల్లి, పెన్ పవర్, అక్టోబర్ 31 :** దేశ సమైక్యతకు ప్రతికిగా నిలిచిన ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం ఆదర్శమని ఎస్సై వి క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం జీలుగుమిల్లిలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుండి జగదంబ సెంటర్ వరకు ఈ కార్యక్రమం నిర్వహించారు. దేశ సమైక్యత దేశ అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం తొలి కేంద్ర హెూం శాఖ మంత్రిగా వల్లభాయ్ పటేల్ చొరవతో కొన్ని సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు .ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సిబ్బంది, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మొంథా తుఫాను బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ : ఎమ్మెల్యే గోరంట్ల




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 31**
మొంథా తుఫాను వల్ల ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని రూరల్ శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. శుక్రవారం హుకుం పేట డి-బ్లాక్ వద్ద నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ తో కలిసి ఆయన నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లా డుతూ, తుఫాను కారణంగా హుకుం పేట పరిధిలో 71 కుటుంబాలకు, సాటి లైట్ సిటీ పరిధిలో 5 కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రతి కుటుంబానికి బియ్యం 25 కిలోలు, కందిపప్పు 1 కిలో, పంచదార 1 కిలో, నూనె 1 కిలో, బంగాళదుంపలు 1 కిలో, ఉల్లిపాయలు 1 కిలో చొప్పున అందచేశామన్నారు.

తుఫాను కారణంగా మత్స్యకారుల కువారికి 50 కిలోల బియ్యం నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయ కత్వంలో ప్రభుత్వం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవడం వలన తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నష్టాన్ని తగ్గించినట్లు చెప్పారు. అధిక వర్షాల కారణంగా పంటలకు కొంత నష్టం జరిగినా, ప్రాణనష్టం లేకుండా చర్యలు తీసుకున్నామని తెలిపారు. హుకుం పేటలో వడియం పేట, కరెంటు లైన్ కింద ఇళు ఉన్న వారికి టిడికో గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ .కృష్ణ నాయక్ మాట్లాడుతూ, అధికారుల సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవడం వలన తుఫాను వల్ల పెద్ద నష్టం జరగలేదని తెలిపారు. ఒక్క కుటుంబానికి ఆరు రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశామని, తుఫాను బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వనికి నివేదికలు పంపించినట్లు తెలిపారు. ఇళ్లకు నష్టం జరిగిన కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయించేందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో సునీల్ ఆర్మ్‌స్ట్రాంగ్, సివిల్ సప్లైస్ ఏఎస్ఓ ఆంజనేయులు, దుద్దుపూడి రమేష్, పెండ్యాల రామకృష్ణ, బొప్పన నానాజీ, బొప్పన శీను, గారపాటి నాగేశ్వరరావు, ఇరా శీను, కొల్లి దుర్గాప్రసాద్, చాముండ్రి నాని, తిరుపతి రాము, కటిక సాయి, కే. శ్రీను, ఇమ్మని శివరామకృష్ణ, ఇళ్ల రమణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



**గోకవరం , పెన్ పవర్,అక్టోబర్ 31:** గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉక్కు మనిషిగా పేరు పొందిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 1875 అక్టోబరు 31న గుజరాత్‌లోని నదియాడ్ పట్టణంలో జన్మించారన్నారు.పటేల్ ప్రముఖ భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, న్యాయవాది మరియు రాజనీతిజ్ఞుడు అన్నారు. భారతదేశానికి మొదటి ఉప ప్రధానమంత్రిగా ఆయన దేశ ఐక్యతకు, ప్రత్యేకించి 500కు పైగా సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయనను భారతదేశ ఉక్కుమనిషి అని కూడా పిలుస్తారని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, పెద్దాడ వెంకన్న దొర, కటకం చలం, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తటికొండ సురేష్, మళ్ల అధిశేషు, దార శ్రీను నెల్లి శ్రీను, గని రాజు, దుర్గారావు, మందపాటి సతీష్, నందూరి దుర్గారావు, పలకం శెట్టి శ్రీను, కేబుల్ రాజు, హర్ష, తదితరులు పాల్గొన్నారు.

## బలుసు పాపారావు మృతి సీపీఐ పార్టీ కి తీరని లోటు



**ఎటపాక, పెన్ పవర్,అక్టోబర్ 31:** సమ, సమాజ స్థాపన కోసం, తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు కష్టపడుతూ తుది శ్వాస విడిచే వరకు కమ్యూనిస్టు పార్టీలో కొనసాగిన బలుసు పాపారావు మరణం భారత కమ్యూనిస్టు పార్టీకి, వారి కుటుంబానికి తీరని లోటని సీపీఐ నాయకులూ
పేర్కొన్నారు. ఎటపాక మండలం సీతాపురం గ్రామానికి చెందిన బలుసు పాపారావు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందాడు. ఆయన
మృతదేహంపై సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రావుల పల్లి రవి కుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, చింతూరు
సీపీఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్ రావు సహాయ కార్యదర్శి వాసం రాము, ఎంపీటీసీ కంటే రాజు,మండల కార్యదర్శి ఎలిశాల నాగరాజు,
వరద బ్రహ్మం,లంబూ శ్రీను, సున్నం శ్రీను,సవలం శ్రీరాములు మృతదేహంపై రెడ్ క్లాత్, సీపీఐ జెండా కప్పి నివాళులర్పించారు.

## అన్నదేవరపేటలో మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులు



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 31:** దేశంలోని ప్రతీ గ్రామంలో అన్ని గృహాలకు మంచినీటిని అందించాలి అనే కార్యక్రమంలో భాగంగా అన్నదేవరపేట గ్రామంలోని బీసీ కాలనీలో మంచినీటి ట్యాంక్ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను స్థానిక నాయకులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సొసైటీ డైరెక్టర్లు వెలుగుబంటి బాలకృష్ణ, చెవ్వూరి బంగారాజు తదితరులు పాల్గొని, మంచినీటి నిర్మాణ పనులను పరిశీలించారు.

## వచ్చే నెల 2న సబ్ జూనియర్స్ కబడ్డీ ఎంపిక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 31 :** తూర్పుగోదావరి జిల్లా కబాడీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్16 సంవత్సరాల బాలురు, బాలికలు కబడ్డీ ఎంపిక స్థానిక ఎస్ కే వి టి డిగ్రీ కాలేజీలో వచ్చే నెల 2వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండి జరుగుతాయని అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బురిడి త్రిమూర్తులు తెలిపారు. ఈ కబడ్డి పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వయసు 16 సంవత్సరాల లోపు ఉండాలని, బాలురు 60 కేజీలు, బాలికలు 55 కేజీలు లోపు ఉండాలని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ఒరిజినల్ ఆధార్ కార్డు, 3 ఆధార్ కార్డు జిరాక్స్ లు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పనిసరిగా తీసుకొని రావలసిందిగా కోరారు. ఈ ఎంపికలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు పేరం రవీంద్ర ఆధ్వర్యంలో జరుగుతాయని తెలిపారు. జిల్లాకు సంబంధించిన 19 మండలాల క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యా యులు, సీనియర్ క్రీడాకారులు, క్రీడా అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు. ఇతర వివరాలకు బురిడీ త్రిమూర్తులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి, 9848735152 ను సంప్రదించవచ్చున్నారు.

## బడుగు బలహీన వర్గాల్లో చేరగని ముద్ర వేసిన నాయకురాలు ఇందిరా గాంధీ .... ధర్నాలకోట శ్రీను





**ప్రత్తిపాడు, పెన్ పవర్, అక్టోబరు 31 :** భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రత్తిపాడు అంబేద్కర్ కళామందిర్ సెంటర్ లో సంస్మరణ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ధరణాలకోట శ్రీను ఆధ్వర్యం వహించారు. ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ధరణాలకోట శ్రీను మాట్లాడుతూ "ఇందిరా గాంధీ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన నాయకురాలు. నిరుపేదలకు గృహాలు, విద్య, వైద్యం వంటి సదుపాయాలు అందించారు. ఆమె చూపిన దారిలో నడిచి కాంగ్రెస్ పార్టీని మరింత బలపరచాలి. రాబోయే కాలంలో రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని ప్రజలంతా కోరుకోవాలి" అన్నారు.

ఈ కార్యక్రమంలో దాసరి సత్తిబాబు, కందిమల్ల స్వామి, కాకర నాగేశ్వరరావు, పెదపాటి నాగేశ్వరరావు, మువ్వల అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి-ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:** కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వారి సమస్యలు తెలియజేస్తూ 9 వినతి పత్రాలను అందించారు. ఎమ్మెల్యే స్వయంగా వినతి పత్రాలు స్వీకరించారు. వారి సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా అధికారులతో మాట్లాడారు. సమస్య చిన్నదైనా, పెద్దదైనా త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమస్య పరిష్కారం కానప్పుడు, అర్జీదారులకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ సూరపనేని చిన్ని, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మొంథా రైతులు, మత్స్యకారులకు తుఫాను సహాయం చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 31:** మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తున్నదని శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం ధవళేశ్వరం లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ , ప్రభుత్వ యంత్రాంగాన్ని ముందుగానే అప్రమత్తం చేయడం వల్ల తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ పెద్ద ఎత్తున నష్టాన్ని నివారించగలిగామని తెలిపారు. అధిక వర్షాల కారణంగా పంట నష్టం జరిగి నప్పటికీ ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈదురు గాలుల వలన కరెంట్ స్తంభాలు, చెట్లు కూలినా, తక్షణ చర్యలతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించామని వివరించారు. ధవళేశ్వరం పంచాయతీ పరిధిలోని 251 కుటుంబా లకు ఒక్కొక్కరికి 50 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పామాయిల్, కిలో పంచదార, కిలో ఉల్లిపాయలు, కిలో బంగాళాదుంపలు పంపిణీ చేసినట్లు తెలిపారు. నష్టపోయిన రైతాంగాన్ని గుర్తించి పంట నష్టాన్ని అంచనా వేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. వారికి అన్ని విధాల సహాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాజమండ్రి రూరల్ పరిధిలో మరో 173 కుటుంబా లకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు రూ. 1,55,000 ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య అధికారి కె. నిర్మల కుమారి, మండల ప్రత్యేక అధికారి కె.ఎన్. జ్యోతి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో కె. ఆర్మ్‌స్ట్రాంగ్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 31:** సీతానగరం మండలంలోని చిన కొండేపూడి ముగ్గళ్ళ రాజాంపేట సింగవరం గ్రామాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన 236,548 రూ. విలువ గల రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరు కాబడిన చెక్కులను జనసేన పార్టీ నా సేన కోసం నావంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు శుక్రవారం కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేద ప్రజల పాలిట వరమని పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ అంటూ నిలుస్తుంది అని అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న ఎంతోమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి సాయం కొండంత ధైర్యాన్నిస్తుందనిరాష్ట్రంలో వైద్యం, విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందనిపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కాంద్రు శేఖర్, మట్టవెంకటేశ్వరరావు, చైర్ పర్సన్ పప్పుల సురేష్, మట్ట కాపు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికో పారిశ్రామికవేత్తను తయారుచేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం






- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు
- ఎమ్ఎస్ఎంఈ యూనిట్ల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు

**ఆత్రేయపురం, పెన్ పవర్ అక్టోబర్ 31:**ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయడం ద్వారానే గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలపరచగలమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం డీఆర్డీఏ వెలుగు కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంఎస్ఎంఈ యూనిట్ల స్థాపనపై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. శ్రీకర్, డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాయి జయచంద్ర, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రాజు, పీఎంఈజీపీ మరియు పీఎంఎఫ్ఎమ్ఈ జోనల్ మేనేజర్ శ్రీనివాస్, నాబార్డ్ బ్యాంక్ మేనేజర్ స్వామి నాయుడు, ఎంపీడీవో వెంకట రమణ తదితర అధికారులు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మాట్లాడుతూ ౹ గ్రామీణ ప్రాంతాల్లో లభ్యమవుతున్న ముడి సరుకులను ఆధారంగా చేసుకొని చిన్న, సూక్ష్మ పరిశ్రమలను స్థాపించడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. యువతీ యువకులు, మహిళలు, రైతులు స్వయం ఆధారంగా నిలబడితేనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుంది, అని అన్నారు. ఆత్రేయపురం ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన పూతరేకులు, మామిడి తాండ్ర వంటి ఉత్పత్తులు గ్రామీణ పారిశ్రామిక అభివృద్ధికి చక్కని ఉదాహరణలని ఆయన పేర్కొన్నారు.మన చుట్టూ లభించే ముడి సరుకులు, వనరులు, సహజసిద్ధమైన సామర్థ్యాలను గుర్తించి వాటికి అనుగుణంగా యూనిట్లు స్థాపిస్తే, మనతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు. అదే అసలు అభివృద్ధి," అని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం యువకులు, మహిళలు, రైతులు, గ్రామీణ హస్తకళాకారుల అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## రాజకీయాలను పక్కనపెట్టి ఏలేశ్వరం పట్టణాన్ని అభివృద్ధి చేద్దాం: ఎమ్మెల్యే సత్య ప్రభ.

ఏలేశ్వరం పట్టణాభివృద్ధికి 4 కోట్లు రూపాయలు నిధులు మంజూరు.







**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 30:** ఎన్నికల్లో మాత్రమే రాజకీయాలు చేయాలి. ప్రస్తుతం అధికారం లో ఉన్నాము. ప్రస్తుత రాజకీయాల్లో ప్రక్కన పెట్టి ఏలేశ్వరం పట్టణాభివృద్ధి కోసం కృషి చేద్దాం అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ అన్నారు.
ఏలేశ్వరం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. మున్సిపల్ కార్యాలయం మీటింగ్ హాల్లో చైర్ పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. 20 వార్డుల కౌన్సిలర్లు, ఇద్దరు కో ఆప్షన్ సభ్యులు తో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించి, రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, విద్యుత్ సదుపాయాల విస్తరణ వంటి మౌలిక వసతుల కల్పన తో పాటు పట్టణాభివృద్ధికి సంబంధించిన 4 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయాలని కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసి ఆమోదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, రాజకీయాలను పక్కనపెట్టి ఏలేశ్వరం అభివృద్ధి కోసం అందరూ కలసి పని చేయాలి అన్నారు. తన పుట్టిన ఊరు ఏలేశ్వరాన్ని ఆధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యం అని అన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి ఎం.నారాయణ తో మాట్లాడి పాత బీ పీ ఎస్ -2019, ఎల్ ఆర్ ఎస్-2020 సంవత్సరాలలో వచ్చిన గ్రాంట్ల ద్వారా 4 కోట్ల రూపాయలను ఏలేశ్వరం మున్సిపాలిటీకి తీసుకురావడంలో కృషి చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ కు కౌన్సిల్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. గత వైసీపీ పార్టీ ప్రభుత్వం ఏలేశ్వరం నగర పంచాయతీ అభివృద్ధికి ఏ కోసనా నోచుకోలేదని , తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత నగరాభివృద్ధికి విశేషంగా కృషి జరుగుతుందని కౌన్సిలర్ బొదిరెడ్డి గోపాలకృష్ణ సభకు తెలపడం విశేషం. ఇదే కౌన్సిల్లో సభ్యుడుగా ఉన్న గోపాలకృష్ణ 5 సంవత్సరాలుగా ఏలేశ్వరం పట్టణం అభివృద్ధి జరగలేదని చెప్పడంతో కౌన్సిల్ సభ్యులు ఒకింత ఆశ్చర్యానికి గురయ్యారు. కౌన్సిల్ సభ్యుడు బదిరెడ్డి గోవింద్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఎన్నికైన సత్య ప్రభ 15 నెలల తర్వాత తొలిసారిగా ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనడం సంతోషమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రతిపక్ష వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యులు సన్మానించడం విశేషం. కాగా కౌన్సిల్ సభ్యులు లేవనెత్తిన వార్డుల్లో డ్రైన్లు, వీధి రోడ్లు, శానిటేషన్, పట్టణాభివృద్ధిపై విషయాలపై పదేపదే ప్రశ్నించారు. ఎన్నో ప్రజా సమస్యలు ఉండగా పార్కు అభివృద్ధి, మరెన్నో ప్రజా ప్రయోజనాల కోసం, అస్తవ్యస్తంగా ఉన్న ఎస్సీ ప్రజల నివాసముంటున్న రోడ్ల దుస్థితిలో ఉన్నాయని ప్రశ్నలు లేవనెత్తారు. కొందరు కౌన్సిల్ సభ్యులు ఎమ్మెల్యేను అడిగిన ప్రతి ప్రశ్నకు కౌన్సిల్ సభ్యుడు బొదిరెడ్డి గోపాలకృష్ణ సమాధానాలు చెప్పడం తో కౌన్సిల్ సభ్యులు ఒకింత అసహనానికి గురయ్యారు. ఎమ్మెల్యే పట్టణాభివృద్ధికి నిధులు తీసుకురావడం సంతోషించదగ్గ విషయమైనప్పటికీ, కౌన్సిల్ సభ్యులకు తెలియకుండా ఏకపక్షంగా నిర్ణయాలు జరుగుతున్నాయని ప్రతిపక్ష కౌన్సిలర్లు ఆరోపించారు. ఇదిలా ఉండగా చైర్ పర్సన్ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల ప్రశ్నలకు జవాబు ఇచ్చే ప్రయత్నం కూడా చేయలేదు.ఈ కౌన్సిల్
సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ సిడగం త్రి వేణి మరో వైస్ చైర్మన్ మశిరపు బుజ్జి కౌన్సిలర్లు బదిరెడ్డి గోవింద్ బాబు, బొదిరెడ్డి గోపాలకృష్ణ , పెండ్రా శ్రీను కొనాల వెంకటరమణ, అలమండ చలమయ్య కోరాడ రామ లక్ష్మి దేవి, రొట్టా చిట్టీ గౌరి, సామంతుల హైమావతి, మూది నారాయణ స్వామి ,సుంకర హైమావతి బదిరెడ్డి వెంకటరమణమ్మ యండగుండి నాగబాబు, కోఆప్షన్ నెంబర్లు వాగు బలరామ్ దాకమూరి వెంకటరమణ కుమారి మున్సిపల్ కమిషనర్ పి. సూర్య ప్రకాశ రావు, మేనేజర్ జ్ఞాన ప్రకాష్ ,ఆర్ ఐ రాజవ్ ,శానటరీ ఇన్స్పెక్టర్ కుమార్ రాజా, సీనియర్ అసిస్టెంట్ శేషు రాజు , ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం. సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వాడపల్లి వెంకన్నను దర్శించిన డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి

స్వామివారి అనుగ్రహంతో ప్రజాసేవలో ముందుకు సాగుతాను -చంద్రమౌళి





**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 31:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న చంద్రమౌళి కుటుంబ సభ్యులను ఆలయ అర్చకులు స్వాగతించి, వేదాశీర్వచనం చేసి స్వామివారి ప్రసాదం అందజేశారు.
తరువాత ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు చంద్రమౌళికి స్వామివారి చిత్రపటాన్ని అందజేసి సత్కరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది.చంద్రమౌళి మాట్లాడుతూ ౹ "వాడపల్లి వెంకన్న అనుగ్రహం నాకు ఎల్లప్పుడూ ఉంది. ప్రజా సేవలో మరింత అంకితభావంతో ముందుకు సాగేందుకు ఇది నాకు ఆధ్యాత్మిక బలం. వాడపల్లి క్షేత్రం ఆధ్యాత్మికంగా ఎంతో ప్రాముఖ్యత కలిగినది. స్వామివారి ఆశీస్సులతో డీసీఎంఎస్‌ను మరింత బలోపేతం చేసి, రైతులు, మహిళలు, చిన్న వ్యాపార వేత్తలకు ఉపయోగపడే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తాను," అని అన్నారు.ఆలయ చైర్మన్ ముదునూరి వెంకటరాజు మాట్లాడుతూ ౹ "ప్రతి ఏడాది అనేక మంది ప్రజా ప్రతినిధులు, అధికారులు వాడపల్లికి వచ్చి వెంకన్న ఆశీర్వచనం పొందుతారు. చంద్రమౌళి స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం," అన్నారు.
ఈ సందర్భంగా ఆలయ పండితులు స్వామివారి మంగళహారతులు నిర్వహించగా, భక్తులు హర్షాతిరేకాలతో "గోవిందా గోవిందా" నినాదాలు చేశారు.స్వామివారి దర్శనం అనంతరం చంద్రమౌళి ఆలయ పరిసరాలను పరిశీలించి భక్తుల సౌకర్యాలపై అధికారులతో చర్చించారు.

## జొన్నాడ గ్రామంలో బ్లీచింగ్ చల్లించిన సర్పంచ్



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 31:**తుఫాన్ ప్రభావం వల్ల గ్రామాల్లో మురికినీరు చేరి రోగాల బారినపడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా గ్రామంలో బ్లీచింగ్ చల్లిస్తున్నట్లు సర్పంచ్ కట్టా శ్రీనివాస్ తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో మండలంలోని జొన్నాడ గ్రామపంచాయతీ పరిధిలో శుక్రవారం పారిశుధ్య కార్మికుల సహకారంతో బ్లీచింగ్ చల్లించారు.అలాగే మంచినీటి సదుపాయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనారోగ్యం బారినపడకుండా, కలుషిత నీరు తాగకూడదని తెలియజేస్తూ, శుద్ధమైన మంచినీటిని అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుభాష్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ వల్లే దేశం ఏకం అయింది.

ఘనం గా సర్దార్ పటేల్ 150 జయంతి వేడుకలు.

**కపిలేశ్వరపురం పెన్ పవర్ అక్టోబర్ 31:**స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి వేడుకలు కపిలేశ్వరపురం లో మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు నామాల శ్రీనివాస రావు ఆధ్వర్యం లో శుక్రవారం ఘనం గా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్ ఉపప్రధానిగా ఉన్న తొలి రోజులలో 543 సంస్థానాలను అఖండ భారతంలో విలీనం చేసి గొప్ప ఖ్యాతి నార్జించి సర్దార్ గా పేరుగాంచారు ముఖ్యంగా పేరుగాంచన తీవ్రవాద దేశాలుగా పేరు గాంచిన హైదరాబాద్,ఈశాన్య దేశాలైన ,జునాగడ్,నాగాలాండ్, మిజోరం, వంటి దేశాలను భారత దేశం లో విలీనం చేశారన్నారు. కాశ్మీర్ రాజు హరిసింగ్ పక్కదేశం పాకిస్తాన్ ధాటికి తట్టుకోలేక భారత్ లో విలీనం చేస్తే నాయకత్వ లోపం తో ప్రధాని నెహ్రూ ఐక్య రాజ్య సమితి లో పెట్టడం వల్ల కాశ్మీర్ దేశ అంతర్గత సమస్య కాస్తా అంతర్జాతీయ సమస్య గా మారి ఇప్పటికీ రావణ కాష్టం లా మండుతూనే ఉందని, పటేల్ ఏ సమస్య లేకుండా చేసి దేశాన్ని ఏకం చేసి ,ఉక్కు మనిషి గా పేర్గాంచారన్నారు . ఆయన సేవలను కాంగ్రెస్ విస్మరిస్తే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పటేల్ జయంత్ రోజున జాతీయ ఐక్యతా దినోత్సవం నిర్వహిస్తూ, యూనిటీ ఆఫ్ లిబర్టీ కి గుర్తు గా సర్దార్ పటేల్ 125 అడుగుల విగ్రహం నెలకొల్పాడన్నారు .కపిలేశ్వరపురం లో నిర్వహించిన ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## దేశ సమైక్యతకు ప్రాణాలర్పించిన ఇందిర నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ అక్టోబర్ 31:**దేశ రక్షణ, సమైక్యతకు గాంధీ, నెహ్రూ కుటుంబాలు ఎల్లప్పుడూ కృషిచేసాయని, ఇందిర, రాజీవ్ గాంధీ తమ ప్రాణాలను సైతం అర్పించారని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ కొనియాడారు. భారతరత్న, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 41వ వర్ధంతి సందర్భంగా స్థానిక జాంపేట వంతెన వద్ద ఆమె విగ్రహానికి బాలేపల్లి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను ప్రశంసించారు. బ్యాంకుల జాతీయికరణ, రాజాభరణాల రద్దు, 20 సూత్రాల పథకం అమలు వంటివి దేశ చరిత్రలో నిలిచిపోయాయన్నారు. గాంధీ, నెహ్రూ కుటుంబాలను బీజేపీ ప్రభుత్వం దేశ ద్రోహులుగా చిత్రీకరించేందుకు కుట్రలు చేయడం దారుణమన్నారు. ఉక్కు మహిళగా దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ కాంగ్రెస్ వాది అని, ఆయన ఉప ప్రధాని పదవిని కూడా నిర్వహించారన్నారు. మొంథా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, లక్షల ఎకరాల్లో పంట నాశనం అయ్యిందని, వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. కొత్త రుణాలు, ఎరువులు, విత్తనాలు ఉచితంగా ఇచ్చి రైతులను ఆదుకోవాలన్నారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి కొవ్వూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ కుటుంబాల కృషి వల్లనే దేశం అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ముస్లింకి మంత్రి పదవి ఇస్తుంటే బీజేపీ అడ్డుకోవడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. మతతత్వ పార్టీగా ముద్రవేసుకున్న బీజేపీ తీరును ప్రజలు గ్రహించా లన్నారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి సైతం ఇందిరా గాంధీని ప్రశంసిం చారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షుడు మార్టిన్ లూథర్, కాంగ్రెస్ నాయకులు చింతాడ వెంకటేశ్వరరావు, చామర్తి లీలావతి, పట్నాల శ్రీనివాస్, నల్లా వీర్రాజు, గట్టి నవతారకేష్, కాటం రవి, బత్తిన చంద్రబాబు, యిజ్జరౌతు సత్యనారాయణ, యాళ్ల మాచరయ్య, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ బాధిత కుటుంబాలకు అండగా ఎమ్మెల్యే ముప్పిడి



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**కొవ్వూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, హార్టీకల్చర్, అగ్రికల్చర్, ఎలక్ట్రికల్, హౌసింగ్, ఫిషరీస్ పలు శాఖల అధికారులతో మొంథా తుఫాన్ పై క్షేత్ర స్థాయిలో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తుఫాను కారణంగా ఏర్పడిన నష్టాలపై త్వరగా అధ్యయనం చేసి, నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ప్రాథమికంగా కొవ్వూరులో సుమారు 1050 ఎకరాల వరి, మినుములు 25 ఎకరాలు పంట నష్టపోయినట్టుగా అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ వారు తెలియజేశారని తెలిపారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ కి సంబంధించి ఐదు మండలాలకు ఓకే ఓక ఆఫీసర్ ఉండటం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది కాబట్టి మండలానికి ఒక ఆఫీసర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిస్ట్రిక్ట్ హార్టికల్చర్ ఆఫీసర్ ని కోరడం జరిగింది. తుఫాన్ వల్ల హార్టికల్చర్ కి సంబంధించి సుమారు ప్రాథమికంగా అంచనా ప్రకారం 760 ఎకరాలు పంట నష్టం జరిగినట్లు గుర్తించారు. 730 ఎకరాలు అరటి, 30 ఎకరాలు బొప్పాయిగా గుర్తించారు. సైక్లోన్ కారణంగా ఇంటికి పరిమితమైన మత్స్యకారులు అందరికి ఆర్థిక సహాయాన్ని, నిత్యాస సరుకులు అందించాలని కోరడం జరిగిందని అన్నారు. కేవలం చేపల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్న సుమారు పదహారు వందల కుటుంబాలకు న్యాయం చేయాలని తెలిపారు. తుఫాన్ కారణంగా పూర్తిగా, పాక్షికంగా పాడైపోయిన గృహాలు అన్నింటిని శాంక్షన్ చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ టీడీపీ ద్విసభ్య కమిటీ జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావితులకు ప్రభుత్వం అండగా ఉంది

- ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమయానుకూలంగా స్పందించింది
- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు
- ఆర్డీవో రాణి సుస్మిత



**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**మొంథా తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన రైతాంగానికి, ప్రజలకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందించడం జరుగుతుందని శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఆర్డీవో రాణి సుస్మిత లు పేర్కొన్నారు. శుక్రవారం కొవ్వూరు మండలంలోని మద్దూరు గ్రామ జెడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో మొంథా తుఫాను బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం తుఫాను ముందస్తు హెచ్చరికల దశలోనే యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం వలన తుఫాను ప్రభావం ఉన్నప్పటికీ ఎటువంటి మానవ, పశు నష్టం జరగకుండా సమర్ధవంతంగా నివారించగలిగామని తెలిపారు. అధిక వర్షాలు, ఈదురు గాలుల కారణంగా కొంత పంట నష్టం సంభవించి నప్పటికీ, జిల్లా యంత్రాంగం వేగంగా స్పందించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించిందని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు కూలిన ప్రాంతాల్లో తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా భారీ నష్టం నివారించడమే కాకుండా, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టారని చెప్పారు. మద్దూరు గ్రామానికి చెందిన 15 కుటుంబాలకు, కొవ్వూరు పట్టణానికి చెందిన 38 కుటుంబాలకు తుఫాను అనంతరం 48 గంటల్లోనే సహాయక చర్యలుగా నిత్యావసర సరుకులు 50 కేజీలు బియ్యం, ఒక కేజీ కందిపప్పు, ఒక కేజీ పామాయిల్, ఒక కేజీ పంచదార, ఒక కేజీ ఉల్లిపాయలు, ఒక కేజీ బంగాళా దుంపలు పంపిణీ చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. గతంలో ఇంత వేగంగా సహాయక చర్యలు చేపట్టిన ఉదాహరణలు లేవని పేర్కొంటూ, నష్టపోయిన రైతాంగానికి పంటనష్టం అంచనాలు వేయించి, అవసరమైన ఆర్థిక సహాయం అందించే దిశగా చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ తుఫాను ప్రభావం ప్రారంభమైన నిమిషాలకే తహసీల్దార్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, పోలీసులు కలసి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారని వివరించారు. వాతావరణ హెచ్చరికలు అందిన వెంటనే పునరావాస కేంద్రాలను సిద్ధం చేసి, ప్రజలకు మౌలిక సదుపాయాలు, ఆహారం, త్రాగునీరు, వైద్య సదుపాయాలు కల్పించామని తెలిపారు. ప్రతి బాధిత కుటుంబానికి అవసరమైన నిత్యావసరాలు అందేలా సమన్వయం చేసామని తెలిపారు. ప్రజలు ఈ తుఫాను సమయంలో ప్రభుత్వం, అధికారులు తమ పట్ల చూపిన స్పందనపై సంతోషం వ్యక్తం చేశారు. సమాచారం అందిన వెంటనే అధికారులు గ్రామాలకు చేరుకోవడం, పునరావాస కేంద్రాలకు తరలించి ఆహారం, వసతి కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. పునరావాస కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉండటం, అధికారులు దగ్గరుండి పర్యవేక్షించడం పట్ల ప్రజలు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాకర్ల నారాయుడు, తహసీల్దార్ ఎం.దుర్గా ప్రసాద్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## లాబాభీన్ మసీదు ప్రెసిడెంట్ మొహమ్మద్ హబీబుల్లా ఖాన్ అకాల మృతి





**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 31:**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకులు, రాజమండ్రి జాంపేట ఆజాద్ చౌక్ లాబా భీన్ మసీదు ప్రెసిడెంట్ మొహమ్మద్ హబీబుల్లా ఖాన్ శుక్రవారం మృతి చెందారు. నగరంలో ముస్లిం వర్గాల్లోనే కాకుండా మిగతా సమాజంలోనూ మంచి మనిషి, ఆప్యాయంగా పలకరించే వ్యక్తి మొహమ్మద్ హబీబుల్లా ఖాన్ పేరుపొందారు. ఖాన్ అకాల మరణం కారణంగా తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు ఆయన ఆత్మకు శాంతి కలుగు చేయాలని మాజీ ఎంపీ భరత్, ఏపీ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్పర్సన్, మేడపాటి షర్మిళ రెడ్డి , వైఎస్ఆర్ పార్లమెంటరీ నాయకుడు గూడూరు శ్రీనివాసు, వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి భౌతికకాయాన్ని సందర్శించి ఘన నివాళులు అర్పించారు ఆయన కుటుంబానికి సానుభూతి తెలిపారు.

## తుఫాన్ వల్ల కలిగిన నష్టాల పై సర్వే

- ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్





**రంపచోడవరం, పెన్ పవర్ అక్టోబర్ 31:–** ఏజెన్సీలో మొంథా తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, పంటలను సర్వే చేసి నివేదిక సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంకాలం రంపచోడవరం మండలం గోపవరం, అదేవిధంగా దేవీ పట్టణ మండలంలోని పజ్జులాబాద్, ఇందుకూరుపేట గ్రామాలలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఏజెన్సీలో తుపాను వలన దెబ్బతిన్న ఇండ్లను, వివిధ రకాలైన పంటలు దెబ్బతిన్న వాటిని సర్వే చేసి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. తుఫాను హెచ్చరికలతో ఎక్కడికక్కడ ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారి వారి వెంట తహసిల్దార్లు పి. బాలాజీ, కె.సత్యనారాయణ, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్రావు, ఎంపీడీవో సాల్మన్ రాజ్, మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 60 పేదకుటుంబాలకు వాటర్ ఫిల్టర్స్ ఉచితగా పంపిణీ.



- 70 మంది పాస్టర్స్.కు డిజిటల్ ఆడియో బైబిల్స్ పంపిణీ.
- ప్రతిరోజు పేద పిల్లలకు ఉచిత ట్యూషన్,ఉచిత భోజనం.



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.31:**మండలంలోని వి.ఆర్.పురం బి.సి.కాలనీ,గ్రామంలో శుక్రవారం కృపభారతి చారిటబుల్ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు ఉచితంగా వాటర్ ఫిల్టర్స్,పంపిణీ చేయడం జరిగింది.సుమారుఒక ఫిల్టర్,ఖరీదు 9వేల రూపాయలు ఉంటుందనితెలిపారు.60 కుటుంబాల ప్రజలకుఉచితం గా సహాయంగా అందించారు.వర్షాకాలం,గోదావరి వరదల సమయాల్లోఈ ఫీటర్స్ ప్రజలకు బాగా ఉపయోగపడు తుందని,కృపభారతి చారిటబుల్ ట్రస్ట్,చైర్మెన్ పాస్టర్, రెవ.రెండ్.కె కృపారావుతెలిపారు.ఈరోజు పాస్టర్స్ ఫెలోషిప్,లో 70 మంది పాస్టర్స్,కు డిజిటల్ ఆడియో బైబిల్,ను ఉచితంగా అందించారు.ఈ బైబిల్ ఛార్జిగ్ కరంట్ ద్వారా మరియు సోలార్,ద్వారా ఛార్జింగ్ చేసుకోవచ్చు.దీని విలువ 5వేల రూపాయలు ఉంటుందని,జాగ్రత్తగావాడుకోవాలని,చూసించారు.కృపభారతి చారిటబుల్ ట్రస్ట్,చైర్మెన్ పాస్టర్,రెండ్.కె.కృపారావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో కృపభారతి చారిటబుల్,ట్రస్ట్,సంస్థ పేద మధ్యతరగతి ప్రజలకోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేందుకు ముందుగా సంస్థకొరకు ప్రతి ఒక్కరూ ప్రార్థిం చాలని,ఆయనకోరారు.ఈ కార్యక్రమనికి వచ్చిన పాస్టర్స్ అందరూ ప్రార్థనలుద్వారా కృపభారతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్,కె.కృపారావు ను అభినందించారు.వాటర్ ఫిల్టర్స్, ఉచితంగా అందజేసి నందుకు పేదప్రజలు పాస్టర్స్, చైర్మెన్,కె.కృపారావుకు కృతజ్ఞతలుతెలిపారు.

## రక్తదానం లో యువత ముందుకు రావాలి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 31**: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఒక యువకుడు రక్తదానం చేసి మహిళ ప్రాణాలను కాపాడాడు. మండల పరిధిలోని లింగంపర్తి గ్రామ శివారు కొండ తిమ్మాపురం గ్రామానికి చెందిన మన్నేపల్లి లక్ష్మి అనే గర్భిణీస్త్రీ కి డెలివరీ ఆపరేషన్ నిమిత్తం ఎమర్జెన్సీగా రక్తం అవసరం అనే డాక్టర్లు తెలిపారు. దీంతో వివేకానంద సేవా సమితి సభ్యులు స్పందించి రక్తదాతను ఏర్పాటు చేశారు.ఈ మేరకు మాదాల భార్గవ్ కుమార్ అనే యువకుడు రక్త దానం చేయడానికి ముందుకు వచ్చాడు. ప్రభుత్వ ఆసుపత్రిలో భార్గవ్ నుండి రక్తం సేకరించి డెలివరీ సమయానికి మన్నేపల్లి లక్ష్మికి రక్తం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వివేకాన సేవా సభ్యులు మాట్లాడుతూ యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.రక్తదానం వల్ల ఏ విధమైన నష్టం లేదని, దాతకు త్వరలోనే కొత్త రక్తం పుడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు పెండ్యాల రాజు,సారా శ్రీను, ప్రభుత్వ ఆసుపత్రి ఏఎన్ఎం మంగ,లక్ష్మి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## కోనసీమ తిరుమల వాడపల్లికి వేలాది భక్తుల రాక- భక్తులు విరాళం

### వెంకన్న దర్శనంతో గోవింద నినాదాలతో మారుమోగిన ఆలయ ప్రాంగణం



**ఆత్రేయపురం పెన్ పవర్ అక్టోబర్ 31:**కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోవడానికి తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి వేలాది మంది భక్తులు శుక్రవారం దర్శించుకున్నారు. ఉదయం నుంచే ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు “గోవిందా... గోవిందా” నామస్మరణతో ఆలయ ఆడ వీధుల్లో ప్రదక్షిణలు నిర్వహించగా, ఆ నినాదాలతో మొత్తం ఆలయ ప్రాంగణం మారుమోగింది.

ఏడువారాల వెంకన్నగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి స్వామివారిని దర్శించుకున్న అనంతరం భక్తులు ఆలయ సన్నిధిలో ప్రతిరోజూ నిర్వహిస్తున్న అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా వసంత మండపంలో నిర్వహించిన అష్టోత్తర నిత్యకళ్యాణం కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను పొందారు.

భక్తి భావంతో నిండిన ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా సాగింది. ఆలయ అర్చకులు వేదమంత్రాలతో స్వామివారి కల్యాణాన్ని నిర్వహించగా, వేదఘోషల మధ్య భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. అన్నదాన పథకానికి టి. నరసాపురం మండలం, మక్కినవారిగూడెంకు చెందిన పిన్నమనేని పృథ్వి కృష్ణ %-% విద్యామహిత దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ. 25,116 విరాళం అందించారు. వీరిని ఆలయ అర్చకులు వేదమంత్రాల మధ్య ఆశీర్వచనం చేయగా, ఆలయ సూపరింటెండెంట్ పుడపర్తి రాంబాబు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు. ఆలయ అధికారులు అన్నదాన పథకానికి భక్తులు స్వచ్ఛందంగా విరాళాలు అందించడంపై ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం కావడంతో భక్తుల సంఖ్య సాధారణం కంటే ఎక్కువగా ఉండటంతో ఆలయ ప్రాంగణం భక్తజన సమూహంతో నిండిపోయింది.

# తుఫాన్ తో దెబ్బతిన్న ఏజెన్సీ ప్రాంతం...



- నష్టాలపై సమగ్ర సర్వేకు ఐటిడిఏ పిఓ ఆదేశాలు...
- అప్రమత్తంగా ప్రభుత్వ యంత్రాంగం...
- ప్రాజెక్ట్ అధికారి స్మరణ రాజ్ వెల్లడి..

**దేవీపట్నం,పెన్ పవర్,అక్టోబర్31:** ఏజెన్సీ ప్రాంతంలో మొంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న ఇండ్లు,పంటలను సర్వే చేసి నివేదికలు సమర్పించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం సాయంత్రం ఆయన రంపచోడవరం మండలంలోని గోపవరం గ్రామం,దేవీపట్నం మండలంలోని పజ్జులాబాద్,ఇందుకూరుపేట గ్రామాలను సందర్శించి తుపాను కారణంగా జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఏజెన్సీ ప్రాంతంలో గృహాలు,పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని,వీటి పై సమగ్ర సర్వే నిర్వహించి నివేదికలు సమర్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు.తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం అన్ని స్థాయిల్లో పూర్తి అప్రమత్తతతో పనిచేస్తోందని పేర్కొన్నారు.ఈ పరిశీలనలో తహసీల్దార్లు పి.బాలాజీ,కె. సత్యనారాయణ,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రామ్మోహన్‌రావు,ఎంపీడీవో సాల్మన్ రాజ్,మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మొంధాతుఫాను బాధితులకు నష్టపరిహారం లో ప్రభుత్వ పరిశీలన అవసరం : గుమ్మడి బాలకృష్ణ



**కొత్తపేట, పెన్ పవర్, అక్టోబరు31:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ వారికి సోషల్ వాలంటరీ కార్యకర్త గుమ్మడి బాలకృష్ణ శుక్రవారం ఫిర్యాదు పత్రం సమర్పించారు. ఇటీవల మొంధా తుఫాను ప్రభావంతో కోనసీమ జిల్లా, ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలోని పలు మండలాలు, గ్రామాలు తీవ్రంగా నష్టపోయాయని ఆయన పేర్కొన్నారు. ఆస్తి, ప్రాణ నష్టం చవిచూసిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవడం అభినందనీయమని, అయితే నష్టపరిహారం కేటాయింపులో క్షుణ్ణమైన పరిశీలన జరగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. గ్రామస్థాయి అధికారులు సేకరించిన డేటాను పూర్తి స్థాయిలో ధృవీకరించి, అర్హత కలిగిన బాధిత కుటుంబాలకు మాత్రమే సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గృహ నష్టం, వృత్తి పరికరాల నష్టం వంటి అంశాలపై ప్రత్యక్ష పరిశీలన (ఎంక్వైరీ) చేసి నిజమైన బాధితులకు సాయం అందించాలన్నారు. ప్రభుత్వ ఖజానా దుర్వినియోగం కాకుండా, పేదలకే న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని గుమ్మడి బాలకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## 2 కె రన్ ప్రారంభించిన అడ్డతీగల సీఐ బి.నరసింహమూర్తి..



**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 31:** స్థానిక మండలకేంద్రంలోశు క్రవారంఉదయం6:30గంటలకు అడ్డతీగల సీతపల్లి సెంటర్ నుండి భీముడు పాకల వరకు అడ్డతీగలలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా, యువతతో కలిసి 2 కె రన్ నిర్వహించిన అడ్డతీగల సీఐ నరసింహమూర్తి, ఎస్సై వినోద్ మరియు పోలీసు సిబ్బంది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహమూర్తి మాట్లాడుతూ అమరవీరుల త్యాగ ఫలాలతో పాటుగా, ఈరోజు సర్దార్ వల్లభాయ్ పటేల్ పుట్టినరోజు సందర్భంగా 2 కె రన్ నిర్వహించడం జరిగిందని. ఆయన మన దేశం సుమారు 560 ముక్కలుగా విడిపోయి ఉన్నసమయం లో అన్ని సామ్రాజ్యాలను ఏకతాటిగా తీసుకురావడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎనలేని కృషి చేశారని, దేశభక్తులు త్యాగ ఫలాలతో ఈరోజు మనం అంతా కలిసికట్టుగా ఉంటున్నామని ఆయన సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్సై వినోద్ పోలీస్ సిబ్బంది. కాలేజీ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అడ్డతీగల జిసిసి గోడౌన్ వద్ద హమాలీల ఆధ్వర్యంలో ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం..




**అడ్డతీగల, పెన్ పవర్,అక్టోబర్31:** భారత కార్మిక వర్గ మాతృ సంస్థ ఏఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవం అత్యంత ఘనంగా అడ్డతీగల జిసిసి గోడౌన్ వద్ద హమాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఎర్రజెండాను యూనియన్ అధ్యక్షులు ఎం రాజబాబు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 1920 సంవత్సరంలో అక్టోబర్ 31వ తేదీన బొంబాయిలో ఏర్పడిన మన సంస్థ నేటికి 105 సంవత్సరాలు అయిందని దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర గల కార్మిక సంఘం మరొకటి లేదని తెలియజేశారు.మన ఏ ఐ టి యు సి కి అఖిలభారత స్థాయిలో స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్, సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, పండిట్ జోహార్ లాల్ నెహ్రూ అధ్యక్షులుగా పనిచేశారని తెలియజేశారు. నేడు దేశంలో ఉన్న కార్మిక వర్గానికి దిక్సూచిగా ఉంటూ అనేక హక్కులు సమస్యలు పరిష్కరించడంలో ముందు పీఠాన ఉంది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని ఆయన అన్నారు. నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం పోరాడి ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు పరుస్తూ కార్మికు వర్గానికి ద్రోహం తలపెట్టే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తీసుకొచ్చి,యాజమాన్యాల ప్రయోజనాలు కాపాడుతుందని విమర్శించారు. కార్మికులకు సమ్మె చేసే హక్కు పని గంటలు, సంఘాలు ఏర్పాటు చేసుకున్న హక్కును హరించేందుకు ప్రయత్నిస్తుందని, దీన్ని పోరాటాల ద్వారానే తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రంలో ముఠా కార్మికులు పెద్దపెద్ద బరువులు మోస్తూ కాయికష్టం చేస్తున్న వీరికి వీరు ప్రయోజనాలు కాపాడే విధంగా ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించి, ఈఎస్ఐ గ్రాడ్యుటి ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిసిసి హమాలీలకు పని భద్రత కల్పిస్తూ నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుదలకే అనుగుణంగా కూలి రేట్లు పెంపుదల చేయాలని అధికారుల్ని కోరారు. 2024 జనవరిలో పెరిగిన రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 31 ముగుస్తుందని, కొత్త కూలి రేట్లు పెంపుదలకు ప్రభుత్వ అధికారులు కల్పించుకొని, హమాలీలకు న్యాయం చేసే విధంగా ఎగుమతి,దిగుమతి రేట్లు పెంపుదల చేయాలని కోరారు. మన హక్కులు సమస్యలు పరిష్కరించుకునేందుకు మన ఐకమత్యమే మనకి ఆయుధమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల గోడౌన్ హమాలి సోదరులందరూ పాల్గొన్నారు.

## మత్స్యకారులకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ.

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది : ఎమ్మెల్యే సత్యప్రభ.







**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 31:**స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో మత్స్య, రెవెన్యూ,పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో మత్స్యకారుల కుటుంబాలకు బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేపట్టారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ మొంథా తుఫాన్ కారణంగా వారం రోజుల నుంచి ఏలేరు రిజర్వాయర్లో చేపల వేటను నిషేధించడం జరిగిందని, దీంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని గుర్తించిన కూటమి ప్రభుత్వ ఏలేరు రిజర్వాయర్ లో వేటకు వెళ్తున్న మత్స్యకారులకు 50 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే వేటకు వెళ్లి చనిపోయిన కుటుంబాలను ఆదుకునేందుకు ఆర్థిక సాయం చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఏలేశ్వరం మండల టిడిపి అధ్యక్షుడు యువతల పెదబాబు,కౌన్సిలర్లు అలమండ చలమయ్య, బొద్దిరెడ్డి గోపాలకృష్ణ,మూది నారాయణ స్వామి, యండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ, రాయుడు చిన్న, నాయకులు బుగతా శీను,కర్రోతి గాంధీ,తాసిల్దార్ కుసరాజు, మత్స్య శాఖ అధికారి రాజేంద్ర ,ఎమ్మెస్ఓ రవి, అధికారులు,మత్స్యకారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిలాల్ మస్క్ షాదీ ఖానాకు కమిటీ నియామకం



**– వివరాలు తెలిపిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** వక్ఫ్ బోర్డు ద్వారా నగరంలో బిలాల్ మస్క్ షాదీ ఖానాకు 11 మందితో కమిటీని నియమించడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) తెలిపారు. ఈ మేరకు కమిటీ సభ్యులతో నగర టీడీపీ కార్యాలయానికి అందిన ఉత్తర్వులను కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మహ్మద్ అబ్దుల్లా తదితరులతో కలిసి అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కమిటీ ప్రెసిడెంట్‌గా మహ్మద్ ఇమానుద్దీన్, ఉపాధ్యక్షులుగా అబ్దుల్ అజీమ్, కార్యదర్శిగా మహ్మద్ కరీముల్లా ఖాన్, ట్రెజరర్‌గా అల్లాఉద్దీన్ షరీఫ్, సభ్యులుగా యూసఫ్ అమీర్, షేక్ రబ్బానీ, మహ్మద్ ఫిరోజ్ ఉస్సేన్, మహ్మద్ బషీర్ అహ్మద్, షేక్ అబ్దుల్ కరీమ్, సయ్యద్ రఫీ, మహ్మద్ అబ్బాస్ నియమించబడ్డారని తెలిపారు. ఈ కమిటీ రెండేళ్ల పాటు వక్ఫ్ బోర్డు పాలకవర్గం లో ఉంటుందని, ఆస్తులను సంరక్షించేందుకు, అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీలలోని సమర్థులను ఎంపిక చేసి కమిటీలు వేయడం జరుగుతోందన్నారు. అల్లా ఆశీసులతో వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుని వక్ఫ్ బోర్డు ఆస్తులు పరిరక్షించేందుకు, మసీదుల అభివృద్ధికి కృషి చేయాలని కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ భాషా, రఫిక్ రాజా, షేక్ బషీర్, అస్లాం, మహబూబ్ జానీ, మహమ్మద్ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అప్సరీ, ఎం. ఖాన్, అహ్మద్ నిషా తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి

- మాజీ ఎంపీ మార్గాని భరత్ , పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విమర్శ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబర్ 31 :**

వైద్య విద్యను వ్యాపారం చేయడానికే ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేస్తున్నారని, పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి ఆలంబిస్తుందని

మాజీ ఎంపీ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ విమర్శించారు. శుక్రవారం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైయస్సార్సీపి నిర్వహి స్తున్న కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమంలో భాగంగా స్థానిక 48, 44, 43వ వార్డుల, సిటిఆర్ఐ సమీపంలోని పనసచెట్టు సెంటర్ వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్, వైసిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మాజీ కార్పొరేటర్ అజ్జరపు వాసు ఆధ్వర్యంలో జరిగింది. మెడికల్ కళాశాలలను ప్రభుత్వమే నిర్వహించాలని సేకరించిన సంతకాలను గవర్నర్‌కు అందచేయ డంతో పాటు ప్రజా పోరాటం కూడా చేస్తామని భరత్ రామ్ వెల్లడించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ కి వెళ్తే లక్షలాది రూపాయలు దోపిడీ చేస్తున్నారని వివరించారు. కూటమి ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకాన్ని పునరుద్ధరించడం లేదని విమర్శించారు ముఖ్యమంత్రి చంద్రబాబును, టీడీపీ నాయకులను ప్రజలు నిలదీయాలని పిలుపు ఇచ్చారు. పార్టీ నుండి అజ్జరపు వాసు కార్పొరేటర్‌గా పోటీచేస్తారని ఆయనను గెలిపించాలని కోరారు.

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశారని అన్నారు. 10 మెడికల్ కాలేజీలు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. వైద్యాన్ని వ్యాపారంగా చేయడానికి ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలందరూ ప్రతిఘ టించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెదవేగి మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు



**ఏలూరు అక్టోబర్ 31 పెన్ పవర్:** ముంధా తుఫాను వల్ల గ్రామాలలో గ్రామాలలో పారిశుద్ధ్యం క్షీణించకుండా జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి, దెందులూరు నియోజకవర్గ శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాల మేరకు మండలంలోని మండలంలోని 30 గ్రామ పంచాయతీల పరిధిలో సూపర్ శానిటేషన్ క్లోరినేషన్ కార్యక్రమాలు గట్ల రెండు రోజులుగా నిర్వహించడం జరుగుతుందని ఈ మేరకు కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని పెదపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే హెచ్ వి ఎస్ ఎస్ రవికుమార్ పెన్ పవర్ ప్రతినిధికి తెలిపారు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పెదపాడు మండల కేంద్రంలో సూపర్ శానిటేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ తాతా శ్రీరామమూర్తి ఆధ్వర్యంలో గ్రామంలోని అన్ని వీధులను కాలువలను శుభ్రపరచి రోడ్లపై చెత్త చెదారాలను తొలగించి డ్రెయిన్ లలో,సిల్ట్ తొలగించి వర్షపు నీరు రోడ్లపై నిలువ లేకుండా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏలేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారంపై ప్రత్యేక దృష్టి.





–జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్.

**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 31:** గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఏలేరుకు ముంపు తప్పడం లేదని, సమస్యను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఏలేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ అన్నారు. ప్రాజెక్టు నుండి వరద నీరు దిగువ కాలువలకు 8175 క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో రాజుపాలెం ఆలు కాలువ వద్ద గండి పడి పొలాల లో కి పొంగి పోయింది. దీంతో విషయం తెలుసుకున్న నవీన్ కుమార్ ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,ఎంపీపీ తోట రవి,తోట గాంధీ, గంధం ఈశ్వరరావు మాజీ ఎంపిటిసి గొడే దొరబాబు, ముక్కొల్లు సర్పంచ్ జ్యోతుల రాంబాబు తదితరులతో కలసి ఆయన గండి ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం నీటన మునిగిన వరి చేలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రైతులను ప్రభుత్వం అని విధాలా ఆదుకుంటామని ఏలేరు కాలువ కు శాశ్వత పరిష్కారం చూపుతామనారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం వలన ఏలేరు కాలువ ఆధునీకరణ కు 325కోట్లు మంజూరు చేసినప్పటి పనులు జరగక రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర.ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ముందు చూపు తో తుపాను ప్రభావం అరికట్టడం జరిగింది అన్నారు. అధికారులు కృషి తో ప్రజలు లకు నష్టం జరగకుండా గండిని పూడ్చడం జరిగింది అన్నారు. జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ సభ్యులు భూపాలపట్నం ప్రసాద్, చదరం చంటిబాబు, కాళ్ళ వెంకటేష్, పోకల దొరబాబు తహశీల్దార్ చిరంజీవి, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ,ఏ ఓ నాగం సుధామాధురి,ఇరిగేషన్ ఎఈ శ్రీనివాస్ హరికృష్ణ,ఏ ఓ నాగం సుధామాధురి,ఇరిగేషన్ ఎఈ శ్రీనివాస్ చిరంజీవి, ఎంపీడీఓ బావిశెట్టి హరికృష్ణ,ఏ ఓ నాగం సుధామాధురి,ఇరిగేషన్ ఎఈ శ్రీనివాస్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఆసుపత్రుల్లో డా. ఎన్టీఆర్ వైద్య సేవలు యధాతథం

జిల్లా సమన్వయాధికారి డా పి ప్రియాంక



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 31:**ప్రభుత్వం తో చర్చలు సఫలమవడంతో గత కొన్ని రోజులుగా ప్రైవేట్ ఆసు పత్రులు నిర్వహించిన సమ్మె శనివారం నుండి విరమించుకున్నారని ఇకనుండి డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అన్ని వైద్య సేవలు ప్రైవేట్ ఆసుపత్రుల యందు యథావిధిగా కొనసాగుతాయా ని ఎన్టీఆర్ వైద్య సేవా జిల్లా సమన్వ యాధికారి పి. ప్రియాంక శుక్రవారం తెలిపారు. ప్రజలు గమనించి, ఉచిత వైద్య సేవలను యథావిధిగా పొందగ లరనీ పేర్కొన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో మొత్తం 45 ప్రైవేట్ ఆసు పత్రులు డా. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత వైద్య సేవలను అందిస్తున్నాయనీ వెల్లడించారు.ప్రజలు అపోహలకు లోనుకాకుండా, సమీపంలోని గుర్తింపు పొందిన ఆసుపత్రులను సంప్రదించి ఉచిత చికిత్స పొందగలరన్నారు. మరిన్ని వివరాలకు సంబంధిత ఆసుపత్రులలోని వైద్యమిత్ర సిబ్బందిని సంప్రదించగలరనీ ఆమె తెలియ చేశారు.

# ఘనంగా దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్,
- కాంగ్రెస్ పార్టీ మండలనాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.31**

మండలంలోని వి.ఆర్.పురం దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విగ్రహంవద్ద శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కార్యకర్తలు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అండిమేని లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్,మాట్లాడుతూ భారతదేశం అమెరికాకు సామంతరాజ్యం కాదు అని అమెరికన్ వైట్ హౌస్,లో నిక్సన్,కే చెప్పగలిగిన నేతవు నువ్వు.పాకిస్తాన్ సైన్యాన్ని ఆయుధాలను విడిచిపెట్టి మోకాళ్ళపై కూర్చో బెట్టింది.నీ ధీరత్వమే.దేశానికి కడుపునిండా అన్నం పెట్టిన హరిత విప్లవం నీవల్లనే సాధ్యం.బ్యాంకులను జాతీయం చేసి,రాజభరణాలను రద్దుచేసి,భూసంస్కరణలను అమలు చేసి పేదలందరికీ కూడు,గుడ్డ,నీడలను కల్పించిన,మహానేతవు,ఎదురు ప్రశ్నించి అదేఅంగ రక్షకుని తుపాకి గుళ్ళకు బలైపోయిన తల్లివి,అని కొనియాడారు.పేదల అభివృద్ధి కోసంపలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని,అన్నారు ప్రతి కార్యకర్త ఇందిరాగాంధీ ఆశయాలకోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని,అన్నారు.ఈ కార్యక్రమంలో కుంజా రమేష్, మడకం జానయ్య,కడుపు సత్యనారాయణ,తెల్లం సాయిబాబు, మడక ముత్తయ్య,కుంజా గాంధీ,కారం అశోక్,కారం దేవరాజు,కుంజా దుర్గారావు,సోడి ముత్త య్య,తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి కోటి సంతకాల సేకరణ



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 31:**రాజానగరం నియోజకవర్గంలో వైకాపా ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి సంతకాల సేకరణకు విశేష స్పందన లభిస్తుంది. రాజానగరం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి యువజన విభాగ రాష్ట్ర అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యంలో సీతా నగరం మండలంలోని వంగలపూడి , ముగ్గళ్ళ, పెద్ద కొండేపూడి, సింగవరం గ్రామాల్లో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ రచ్చబండి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలలోని ప్రైవేట్ పరం చేస్తూ నిర్ణయం తీసుకున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైకాపా పిలుపు నిచ్చిన విషయం అందరికీ విధేయతమే అన్నారు.ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, డాక్టర్ బాబు, సింగవరం ఎంపీటీసీ కొమ్మిరి శెట్టి వెంకటేశ్వరరావు, గంట శీను, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్త కొండబాబుకు ఘన సన్మానం



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 31:** స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు)ను ఘన సన్మానించి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చెన్నారావు మాట్లాడుతూ జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలకు నాలుగు సంవత్సరాల పాటు సిపిడిసి కమిటీ సభ్యుడిగా సేవలు అందించిన కొండబాబును తమ కాలేజీ తరపున సన్మానం నిర్వహించామన్నారు. అదేవిధంగా ఆయన అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అనేక అవేర్నెస్ ప్రోగ్రామ్స్ చేస్తున్నారాన్నారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మూర్తి, పాలకుర్తి సురేష్, మానేపల్లి రాజేష్, డిగ్రీ కాలేజ్ అధ్యాపకులు వై.వీర నాగేశ్వరరావు, కే.పార్వతి, జి.వీరబాబు, సిహెచ్ బాలరాజు, డాక్టర్ జి.సురేష్, వై.గోపాలకృష్ణ, వై.శివ గణేష్, బోదిరెడ్డి చక్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ డిఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ





**కూనవరం,పెన్ పవర్,అక్టోబర్ 31.**విపత్కర పరిస్థితులలో ప్రజలు ఉన్నప్పుడు ఏఎస్ డిఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రజలను ఆదుకుంటుందని చింతూరు ఐటీడీఏ పిఓ శుభం నోక్వల్ అన్నారు.మండలంలోని బొజ్జరాయగూడెం,రావిగుడము, తాళ్ల గూడెం,కోడేరు గ్రామాలకు 287 నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఐటిడిఏ పీవో శుభంనోక్వల్ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలో ఆదివాసీలకు నిత్యవసర సరుకులను అందించిన ఏఎస్ డిఎస్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ గాంధీ బాబు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుంటారని కొనియాడారు.గాంధీ బాబు మాట్లాడుతూ నివాస గృహాలు,మన చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచాలని,ఎవరో వస్తారు ఏదో చేస్తారని చూడకుండా శుభ్రం చేసుకోవలసిన బాధ్యత మనపై ఉన్నదని అన్నారు.తద్వారా జ్వరాలు వ్యాపించకుండా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు.

తెలుగుదేశం మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతూ మన్యం లో గత 20 సంలు నుంచి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను చేస్తున్న గాంధీబాబు కి కృతజ్ఞతల తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ కే శ్రీనివాస్,ఎంపీడీవో జగన్నాధ రావు,బొగ్గ నాగిరెడ్డి, మోసం రాము,మీడియం రమేష్, ఏఎస్ డిఎస్ నుండి నేరుపటి రవి, సోయం నాగమణి,ములకలపల్లి పూజిత పాల్గొన్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కటినంగా శిక్షించాలి



–రవికుమార్ అఖిల భారత విద్యార్థి సమాఖ్య

**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**ఇటీవల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరంలో జరిగిన మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నిందితులను కటినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి రవికుమార్ అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రమైన ఆలమూరు స్థానిక సమత కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చట్టాలు ఎన్ని ఉన్నా కటినంగా అమలు చేసే ప్రభుత్వాలు కరువయ్యాయని,దేశంలో రోజురోజుకు మైనర్ బాలికలు పై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు.పోక్సో,దిశ, నిర్భయ లాంటి చట్టాలను కటినంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాజకీయ ఒత్తిళ్లుకి తలొగ్గకుండా అత్యాచారాలకు కారణం అయిన వాళ్ళని శిక్షించాలని లేని పక్షంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

# ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.





**కిర్లంపూడి, పెన్ పవర్ అక్టోబర్ 31:** ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వ యంత్రాంగం తుఫాన్ పై ముందస్తు ప్రణాళికతో నష్ట తీవ్రత తగ్గిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం పెద్దాపురం ఆర్డీవో శ్రీ రమణి తో కలిసి కృష్ణవరం, ఎస్ తిమ్మాపురం, శృంగరాయనిపాలెం, రాజుపాలెం, ముక్కొల్లు గ్రామాలలో పర్యటించి మునిగిపోయిన పంట పొలాలను పరిశీలించి వాలు కాలువ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నన్ను అనేకసార్లు అప్రమత్తం చేయడం జరిగిందని ముఖ్యంగా ఏలేరు ఆయకట్టు ఎలా ఉందని నన్ను అడగడం జరిగిందని గత సంవత్సరం ఇక్కడ భారీ వరదల కారణంగా ఎక్కువ నష్టం జరగడంతో ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. నేను కూడా ఇక్కడ అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ ముందస్తు ప్రణాళికలతో నష్ట నివారణ తగ్గించామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఏలేరు ఆధునికరణకు కృష్ణవరం నుంచి గోనేడ వరకు రిటర్నింగ్ వాలు కట్టించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, మండల టిడిపి అధ్యక్షుడు వీరంరెడ్డి కాశీబాబు, వీరవరం సొసైటీ అధ్యక్షుడు తోట గాంధీ, తూము కుమార్, చదరం చంటిబాబు, కుర్ల చినబాబు, కాళ్ల వెంకటేష్, జ్యోతుల రాంబాబు, బొదిరెడ్ల సుబ్బారావు, ఇరిగేషన్ అధికారులు, పాల్గొన్నారు.

# తుఫాన్ పునరావస బాధితులకు ఆర్థిక సహాయం అందజేత



**ఆలమూరు, పెన్ పవర్,అక్టోబర్ 31:**తుఫాను ప్రభావంతో పునరావాస కేంద్రాలకు చేరుకున్న బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో శుక్రవారం ఒక్కొక్క కుటుంబానికి రూ.3వేలు ఆర్థిక సహాయం అందజేశారు. సర్పంచ్ కట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్డీఏ కూటమి నాయకులు బాధితులకు ఈ మొత్తాన్ని అందజేశారు. గ్రామంలో అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం సుమారు 16 కుటుంబాల సభ్యులు పునరావాస కేంద్రాలకు చేరుకున్నారని, అందుకుగాను ప్రభుత్వం నుండి మొత్తం 36 వేల రూపాయలు ఆర్థిక సాయం బాధితులకు చేకూరిందని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మొంధా తుఫాన్ నష్టాన్ని తగ్గించడానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని వారు అభినందించారు. అలాగే ఆన్లైన్లో సాంకేతిక ఇబ్బందులు ఏర్పడడంతో నిత్యవసర వస్తువులు త్వరలోనే అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అయినవిల్లి సత్తిబాబు గౌడ్, సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి, ద్వారంపూడి సతీష్ రెడ్డి, పడాల శివారెడ్డి,సత్తి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ మారిశెట్టి శ్రీనివాస్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి,భావన శివశంకర్ ప్రసాద్, కర్రీ గంగిరెడ్డి, ఎం బాలాజీ, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీ సి.పి.డి.సి ఏర్పాటు



**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 31**: జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో నూతన కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి మండలి ఏర్పాటు (సి.పి.డి.సి) చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల నిర్వహణ మరియు అభివృద్ధిలో స్థానిక సమాజం వనరులు మరియు నిపుణుల ప్రమేయాన్ని ప్రోత్సహించడానికి స్థాపించబడిందని తెలిపారు. ఈ కళాశాల సి.పి.డి.సి అధ్యక్షులుగా దేవరపల్లి మూర్తి మెంబర్ సెక్రెటరీ, సభ్యులుగా పి.సురేశ్, సాహితి వర్మ, ఎం.రాజేష్, వై.వీర నాగేశ్వరరావు, కె. పార్వతి, జి.వీరబాబు నియమితులయ్యారు. ఈ సమావేశంలో మెంబర్ సెక్రెటరీ దేవరపల్లి మూర్తి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి కోసం తమ వంతు తోడ్పాటుని అందిస్తామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు చిట్యాల విద్యార్థులు ఎంపిక



**గోపాలపురం,పెన్ పవర్ అక్టోబర్ 31 :**నెల్లూరులో నవంబర్ నెలలో జరగబోయే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైఎస్ఎన్ మూర్తి తెలిపారు.అండర్ 14 విభాగానికి సంబంధించి కొవ్వూరులో జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలు జరిగాయన్నారు.ఆ పోటీల్లో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పి.ధనుష్,8వ తరగతి చదువుతున్న ఆర్య ఆనంద్ లు అత్యంత ప్రతిభ కనబరిచారన్నారు.ఆ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఈ ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు.నెల్లూరులో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు.ఈ సందర్భంగా హెచ్ఎం విద్యార్థులను వారికి తర్ఫీదు ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు బి సతీష్ ను అభినందించారు.పాఠశాలలో చదివే విద్యార్థులు వీరిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.చదువుతోపాటు క్రీడల్లో రాణించి అభివృద్ధి చెందాలన్నారు.ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ కృష్ణ,ఉపాధ్యాయులు బొంతా శ్రీను,డి.అరుణకుమారి,వై.అంబేశ్వర రావు,గ్రామస్తులు అభినందించారు.

# జాతీయ ఐక్యత దినోత్సవం




**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 31:** జగ్గంపేట ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ డి.చెన్నారావు ఆధ్వర్యంలో పొలిటికల్ సైన్స్ మరియు హిస్టరి డిపార్ట్మెంట్స్ జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సంధార్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యత, సమైక్యత మరియు జాతీయ సమగ్రతకు ప్రతీకగా భావించబడుతున్నారు. అనంతరం రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాలు, ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సి. హెచ్. బాలరాజు, ఐ. క్యూ.ఏ. సి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.వి.వి. సత్యా నారాయణ, అధ్యాపకులు, అద్యపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లాలో 2,35,031 మంది లబ్ధిదారులకు భరోసా పెన్షన్ పంపిణీకి ఏర్పాట్లు

## కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 31**

జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి శుక్రవారం తెలిపారు.

నవంబర్ 1వ తేదీ ఉదయం నుంచే గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ ప్రారంభమవు తుందని తెలియ చేశారు. వృద్ధాప్యులు, వితంతువులు, నేత కార్మికులు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, దప్పు కళాకారులు, ట్రాన్స్‌జెండర్‌లు, వికలాంగులు తదితర విభాగాలకు పెన్షన్లు రూ.3,000 నుండి రూ.4,000 వరకు పెంచగా, తీవ్రమైన వికలాంగులకు రూ.15,000 వరకు పెంపు అమల్లోకి వస్తుందని వివరించారు. కిడ్నీ, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి బాధితులు, డయాలసిస్ ఉన్న సి కే డి యు రోగులు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి రూ.10,000 చొప్పున పెన్షన్ మంజూరు చేయబడిందని తెలిపారు.

జిల్లాలో మొత్తం 2,35,031 మంది లబ్ధిదారులకు రూ.103.17 కోట్ల పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి న్యాయంగా, పారదర్శకంగా పెన్షన్ అందేలా అధికారులు పర్యవేక్షణ చేస్తారని, ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు నవంబర్ 1 శనివారం ఉదయం నుంచే ప్రతి లబ్ధిదారుడికి ఇంటి వద్దనే పెన్షన్ అందేలా 4,975 మంది పెన్షన్ పంపిణీ అధికారులు తలపెట్టిన విధంగా సమన్వయంతో పని చేస్తారు" అని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు సమక్షంలో క్షేత్ర స్థాయిలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలాల వారీగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ వివరాలు. అనపర్తి మండలంలో 10,160 మంది లబ్ధిదారులకు ?4.38 కోట్లు,(బిక్కవోలు మండలంలో 10,456 మందికి ?4.47 కోట్లు, చాగల్లు మండలంలో 9,191 మందికి ?4.00 కోట్లు, దేవరపల్లి లో 10,839 మందికి ?4.69 కోట్లు, గోకవరంలో 10,384 మందికి ?4.61 కోట్లు,గోపాలపురంలో 8,983 మందికి ?3.88 కోట్లు,కడియం మండలంలో 11,712 మందికి ?5.13 కోట్లు, కోరుకొండలో 12,089 మందికి ?5.47 కోట్లు,కొవ్వూరు మండలంలో 9,978 మందికి ?4.35 కోట్లు, కొవ్వూరు పట్టణంలో 3,892 మందికి ?1.75 కోట్లు, నల్లజెర్ల మండలంలో 11,366 మందికి ?4.95 కోట్లు, నిడదవోలు మండలంలో 10,280 మందికి ?4.52 కోట్లు, నిడదవోలు పట్టణంలో 4,196 మందికి ?1.89 కోట్లు, పెరవలిలో 10,153 మందికి ?4.42 కోట్లు,రాజమహేంద్రవరం పట్టణంలో28,066మందికి12.39కోట్లు,రాజమహేంద్రవరం గ్రామీణంలో 19,808 మందికి ?8.79 కోట్లు,రాజానగరంలో 15,343 మందికి ?6.77 కోట్లు,రంగంపేట మండలంలో 8,787 మందికి ?3.82 కోట్లు, సీతానగరంలో 11,386 మందికి ?4.94 కోట్లు,తాళ్లపూడి మండలంలో 7,679 మందికి ?3.32 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 10,283 మందికి ?4.53 కోట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# ప్రజాస్వామ్యానికి దర్పణం - ప్రజాదర్బార్

44వ దఫాగా ప్రజాదర్బార్ నిర్వహణ -కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**రావులపాలెం,పెన్ పవర్ అక్టోబర్ 31**:ప్రజలే నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకునే అవకాశం కల్పించే ప్రజాదర్బార్ నిజమైన ప్రజాస్వామ్యానికి ప్రతిరూపమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు.శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో 44వ దఫాగా నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన 99 వినతులను స్వీకరించి, వాటిలో అనేక సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు.ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలను తమ దృష్టికి వచ్చే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, గుత్తుల రాంబాబు, పాలూరి సత్యానందం, కొప్పిశెట్టి ప్రసాద్, కొనాల అంబేద్కర్, జక్కంపూడి బాలాజీ, పడాల బుల్లి కొండారెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంట నష్టం పై సమగ్ర నివేదిక సమర్పించాలి





**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 31**: మొంథా తుఫాన్ తో జగ్గంపేట మండలంలో నష్టపోయిన పంట పొలాలను శుక్రవారం జగ్గంపేట వ్యవసాయ అధికారి నరసింహం, కృషి విజ్ఞాన కేంద్రం రంపచోడవరం శాస్త్రవేత్తలు డాక్టర్ వీరాంజనేయులు, డాక్టర్ ఆర్.ప్రవీణ్ బాబు, డాక్టర్ వై.పుష్పవతి బృందం పరిశీలించారు. అనంతరం ఈ బృందం జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ను కలిశారు. తుఫాను వల్ల నష్టపోయిన పంటల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. నష్టపోయిన ప్రతీ రైతు లబ్ధి పొందే విధంగా జాబితాలు తయారుచేసి ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. అదేవిధంగా గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు తక్షణమే స్పందించి వివరాలు తయారు చేసి అందించాలన్నారు. స్పష్టమైన జాబితాను ప్రభుత్వానికి సమర్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

# అడ్డతీగల మండలంలో తుఫాన్ నష్టాన్ని అంచనా వేసిన అధికారులు...





**అడ్డతీగల, పెన్ పవర్,అక్టోబర్31:** మంతా తుఫాన్ కారణంగా అడ్డతీగల ప్రత్యేకాధికారి మరియు అడ్డతీగల తాసీల్దార్ , అసిస్టెంట్ ఇంజినీర్ హౌసింగ్ అడ్డతీగల సంయుక్తంగా సర్వే నిర్వహించారు. కిమ్మూరు, రాయపల్లి, పనుకురాతిపాలెం, తుఫాన్ ప్రభావం తో దెబ్బ తిన్న ఇళ్లను పరిశీలించారు. అడ్డతీగల 2 పాక్షికం1 పూర్తి స్థాయి 1, కిమ్మూరు3పాక్షికం,రాయపల్లి1 పాక్షికం, పనుకురాతిపాలెం పాక్షికం 1 దీనికి సంబంధించి నివేదికను నష్ట నివారణ నిధులు కొరకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కి నివేదిక సమర్పించడం జరిగిందని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ తెలిపారు.

# ఉపాధి శ్రామికులకు ఈ కేవైసీ తప్పిన సరి



ఎంపీడీవో లక్ష్మణరావు

**గంగవరం, పెన్ పవర్, అక్టోబర్ 31:**మండలంలోని ఉపాధి హామీ పథకం శ్రామికులందరికీ తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం( ఈ కె వై సి) నూరు శాతం జరిగే విధంగా ఉపాధి హామీ సిబ్బంది కృషి చేయాలని ఎంపీడీవో లక్ష్మణరావు సూచించారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు శ్రామికులు అధిక సంఖ్యలో హాజరయ్యే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. మస్టర్ల లో అవినీతి జరగకుండా శ్రామికుల అందరి ఆధార్ అనుసంధానం త్వరగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ జేఈ పద్మనాభం ,సిబ్బంది పాల్గొన్నారు.

# తుఫాన్ నష్టం పై సమగ్ర సర్వే

మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు

**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 31:**తుఫాను వల్ల కలిగిన నష్టాలపై సమగ్ర సర్వే నిర్వహించి నష్టం యొక్క వివరాలను నివేదికను సిద్ధం చేయాలని మండల ప్రత్యేక అధికారి కోటేశ్వరరావు ఆదేశించారు. తుఫాను నష్టాలపై శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో తుఫాను నష్టాలను పరిశీలించి నివేదికలు సిద్ధం చేయాలని అన్నారు. పంట నష్టం గృహాల నష్టం పై అంచనాలను చేయాలన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో లక్ష్మణరావు ,మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్, డిప్యూటీ ఎంపీడీవో నర్సింగరావు, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## తిగిరిపల్లి వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 31:**పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరిపల్లి వెంకట్రావు సోదరుడు తిగిరిపల్లి పెద్ద సుబ్బారావు కుమారుడు తిగిరిపల్లి రవీంద్ర, సువర్ణ దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వారి స్వగృహము నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఇచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాయకులు, గ్రామ పెద్దలు, బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసి, నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

## ఏలేరు ముంపు నివారణకు శాశ్వతం చర్యలు చేపట్టాలి.



-మాజీ మంత్రి తోట నరసింహం.

**కిర్లంపూడి, పెన్ పవర్, అక్టోబర్ 31:** కూటమి ప్రభుత్వం ఏలేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోట నరసింహం అన్నారు. శుక్రవారం ఏలేరు ప్రాజెక్ట్ నుండి అధికంగా నీరు విడుదల చేయడంతో కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామంలో వాలు కాలువకు గండిపడి నీట మునిగిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ తక్షణమే ఏలేరు ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చేసి రైతులను అన్ని విధలా ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఉభయగోదావరి జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తోట శ్రీ రాంజీ,తోట బాబ్జి, గంధం నాగు, రాజుపాలెం గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ఐక్యతతో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

తుఫాను సహాయక చర్యల్లో కూటమి నాయకుల పాత్ర ప్రశంసనీయం

నియోజకవర్గ స్థాయి సమావేశంలో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం





**రామచంద్రపురం,పెన్ పవర్, అక్టోబర్ 31:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కూటమి శ్రేణులు ఐక్యతతో సిద్ధం కావాలని పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పిలుపునిచ్చారు. రామ చంద్రపురం ఉమ్మడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జరిగిన రామచంద్రపురం నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మొంథా తుఫాను సహాయక చర్యల్లో మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు అందరూ చురుకుగా పాల్గొని సేవలు అందించడాన్ని ఆయన అభినందించారు. “ఇదే ఐక్యత, ఇదే ఉత్సాహంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కష్టపడి పని చేయాలి” అని సూచించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కోట్లాది రూపాయలు వెచ్చించి చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను వాస్తవాలతో తిప్పికొట్టాలని సూచించారు. “మహానేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మొంథా తుఫాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు తక్కువగా ఉండేలా కాపాడగలిగాం” అని అన్నారు. మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజే యాలని కోరారు. “ప్రభుత్వం ఏర్పడి ఏడాదిలోపే హామీలను నెరవేర్చి ప్రజల మన్ననలు పొందింది” అని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె.గంగవరం మండలాల టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు,చావ్వాకుల నారాయణమూర్తి(డాక్టర్ బాబు), మేడిశెట్టి రవికుమార్, స్వచ్ఛభారత్ డైరెక్టర్ సలాది రమేష్, డిసీలు కృష్ణ చైతన్య, విజయ గోపాలరాజు, నిడదవోలు సుబ్రహ్మణ్యం, పేపకాయల బాబ్జి తదితర నాయకులు, క్లస్టర్ మరియు బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## నాగులదేవి పాడు పశు వైద్యశాలలో డివార్మింగ్ మందుల పంపిణీ



**ఏలూరు ఏలూరు అక్టోబర్ 31 పెన్ పవర్** తుఫాను కారణంగా పశువులు రోగాలు బారిన పడకుండా పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ప్రసాదరావు ఆదేశాల మేరకు వైద్యశాల పరిధిలోని గ్రామాలలోని పశువులకు డి వార్మింగ్ మందులు పంపిణీ చేసినట్లు నాగుల దేవి పాడు జెవివో సిహెచ్ శ్రీరాములు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాన్ని గురువారం పశు సమర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జేవివో మాట్లాడుతూ లేక దూడలకు నెలలో మూడు పర్యాయాలు 10 రోజుల వ్యవధిలో ఒక పర్యాయం పాములు వేయాలని రైతులకు వివరించారు దూడలకు ఈ మందు వేయడం వల్ల పశువులు ఆరోగ్యంగా ఉంటాయని పాలు కూడా అడుగుదలా ఉంటుందని దూడల శరీరంలోని వార్మలు నిర్మూలనకు ఈ మందు ఉపయోగపడుతుందన్నారు దీనివల్ల పశువులు ఎక్కువ ఆహారం తీసుకుని,ఆరోగ్యంగా ఉంటాయన్నారు.

## పదవ తరగతి లో అత్యధిక మార్కులతో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి.

జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష.



**ఆలమూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులతో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష తెలిపారు. ఆలమూరు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల,డాక్టర్ బొబ్బా జయశ్రీ బాలికోన్నత పాఠశాల లు ఆయన శుక్రవారం సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో మమేకమై విద్యార్థినులు అనేక ప్రశ్నలు అడిగి వారికి తగు సూచనలు చేశారు. పాఠశాలలో వెనుకబడి ఉన్న విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించి,అలాగే ఉదయం సాయంత్రం 10వ తరగతి విద్యార్థులకు ప్రైవేటు క్లాసులు నిర్వహించి మంచి విద్యా బోధన అందించాలని ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు అనంతరం పాఠశాలలో జరిగే మధ్యాహ్న భోజనం,విద్యార్థుల బాత్ రూములు పరిశీలించి ఆయా పాఠశాలలో రికార్డులు పాఠశాల ఆవరణలో పరిశీలించారు. అయన వెంట ఏ ఎం ఓ రాంబాబు,మండల విద్యాశాఖ అధికారులు1 బి. అప్పాజీ,ఎంఈఓ 2 ఎన్ రాజు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ ద్వారా ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం..

తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి..



**కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 31:** ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని రుడా (రాజమండ్రి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాజనగరం నియోజకవర్గ ఇన్చార్జి రాష్ట్ర కార్యదర్శి బొడ్డు వెంకటరమణ చౌదరి స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం బూరుగుపూడి కార్యాలయం వద్ద నిర్వహించిన ‘ప్రజాదర్బార్’ కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకట రమణ చౌదరి మాట్లాడుతూ,ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కారణంగానే నియోజకవర్గంలో ప్రజలకు అనేక సమస్యలు తలెత్తాయని ఆయన విమర్శించారు. అందుకే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని నియోజకవర్గాలలో ప్రజాదర్బార్ కార్యక్రమాలను నిర్వహించి, ప్రజల సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ లక్ష్యం ప్రజా సమస్యల సత్వర పరిష్కారమేనని ఆయన ఉద్ఘాటించారు.

## నవోదయాలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం




**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** భారతదేశ తొలి ఉప ప్రధాన మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని స్థానిక జవహర్ నవోదయ విద్యాలయాలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నవోదయ విద్యాలయ ఉపాధ్యాయులు, సిబ్బంది రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యతకు, సమగ్రతకు, రక్షణకు పాటుపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ దేశంలోని సంస్థానాలను విలీనం చేసి భారతదేశ ఐక్యతకు చేసిన కృషి చేశారని, దేశానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివి అని కొనియాడి యూనిటీ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి, ఎన్.సీసీ అధికారి సనపల సత్యనారాయణ, మహంతి లక్ష్మణరావు, చక్రవర్తి, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, అక్టోబర్ 31 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



# బురద రోడ్లపై మట్టితో చదును చేసిన టిడిపి నాయకులు



**ఎటపాక,పెన్ పవర్,అక్టోబర్ 31:**అల్లూరి జిల్లా ఎటపాక మండల పరిధిలోని నెల్లిపాక గ్రామంలో గత కొన్ని నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలకు రోడ్లు గుంతలు ఏర్పడి నడవడానికి వీలు లేకుండా ఉన్న గోతులను మట్టితో చదును చేసి సమస్యను పరిష్కరించిన నెల్లిపాక టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మరియు వార్డ్ మెంబర్ పుట్టి.రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది గొర్రు ముచ్చు.రాము,గోగుబాకు నరసింహారావులు పాల్గొన్నారు.

## తుఫాన్ తో నష్టానికి గురైన పంటలు పరిశీలన





**జగ్గంపేట, పెన్ పవర్, అక్టోబర్ 31**: మొంథా తుపాను కారణంగా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో నష్టానికి గురైన మిర్చి మరియు ఇతర పంటలను శుక్రవారం జగ్గంపేట ఉద్యాన అధికారి శ్రీవల్లి, డాక్టర్ పి. సునీత, సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ ఎం.జానకి, డాక్టర్ పుష్ప, డాక్టర్ ఆంజనేయులు మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు సందర్శించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మిరప పంటలను పరిశీలించి అధిక వర్షాల వలన లోతట్టు ప్రాంతాలలో నీరు నిలబడి మిరప పంట ముంపునకు గురై నష్టం వాటిల్లుతుందన్నారు. అధిక తేమ వలన వేర్ల ద్వారా మొక్కకు అవసరమైన పోషకాలను తీసుకోలేదు గనుక పొలంలో అధికంగా వున్న నీటిని వెంటనే బయటికి పంపించే ఏర్పాటు చేయాలన్నారు. వాలిపోయిన మొక్కలను జాగ్రత్తగా నిలబెట్టి మొదలు చుట్టూ మట్టిని ఎగదోయాలి వడలిన మొక్కలకు లీటరు నీటికి 5గ్రాములు మెగ్నీషియం సల్ఫేటు కలిపిన ద్రావణం పిచికారి చేయాలన్నారు. మొక్కలు తేరుకున్న తరువాత స్థూలపోషకాల మిశ్రమాన్ని (5 గ్రా. లీటరు నీటికి) మరియు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని (2.5 గ్రా లీటరు నీటికి) ఒక దాని తరువాత ఒకటి వారం రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పిచికారి చేయాలని రైతులకు సూచించారు.ం

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ సమైక్యతా దినోత్సవం




**కాకినాడ, పెన్ పవర్, అక్టోబర్ 31:**
లక్ష్మీనారాయణ నగర్, కాకినాడలోని ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవం కార్యక్రమాన్ని శు క్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు ప్రారంభించారు.ఉక్కుమనిషిగా ఖ్యాతి పొందిన సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి డాక్టర్ నాయుడు, ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ"దేశాన్ని ఏకతాటిపైకి తెచ్చి, సంస్థానాల విలీనం సాధించిన సర్దార్ వల్లభభాయి పటేల్ జాతీయ ఐక్యతకు ప్రతీక" అని అన్నారు.డాక్టర్ నాయుడు మాట్లాడుతూ "విద్యార్థులు ఉక్కుమనిషి పటేల్‌ను ఆదర్శంగా తీసుకుని ఉక్కు సంకల్పంతో లక్ష్యాలను సాధించాలి" అని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోసం "సంస్థానాల విలీనం లో సర్దార్ వల్లభభాయి పటేల్ పాత్ర" అనే అంశంపై వక్తృత్వ పోటీ నిర్వహించారు.విజేతలకు డాక్టర్ అడ్డాల చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఎస్ఎస్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, డి. అశ్విని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దోమతెరలు వాడుకోవాలి

## వైద్యాధికారిని డాక్టర్ శ్వేత





**గంగవరం, పెన్ పవర్ ,అక్టోబర్ 31:**దోమ కాటు వల్ల అనేక వ్యాధులు ప్రభలుతాయని దోమకాటు నివారణకు ప్రతి ఒక్కరు తప్పనిసరిగా దోమతెరలు వాడాలని వైద్యాధికారిని డాక్టర్ శ్వేత సూచించారు. శుక్రవారం మండలంలోని ఆమదాల బంధ రాజంపాలెం లో 104 సంచార చికిత్స కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా 73 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. అనంతరం ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించి దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామస్తులకు వివరించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎన్ మనీ ,హెచ్ వి రత్నమ్మ, ప్రధానోపాధ్యాయులు రుక్మిణి దేవి, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతును కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది..





* రాఘవపురం గ్రామ రైతులకు ప్రజలకు ఎమ్మెల్యే భరోసా..
* నీట మునిగిన పంటను, తుఫాన్ ప్రభావంతో ఇల్లును పరిశీలన..
* ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

కోరుకొండ, పెన్ పవర్, అక్టోబర్ 31:
కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామంలో మొంథా తుఫాను వలన కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న వరి పంటలను ఇళ్ళను పరిశీలించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ వీరి వెంట ప్రభుత్వ అధికారులు మండల ప్రత్యేక అధికారి పాల్గొన్నారు బత్తుల బలరామకృష్ణ గారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ సంభవించిన నేపథ్యంలో కోరుకొండ మండలంలో అకాల వర్షాల వల్ల పంట పొలాలు, ఉద్యాన పంటలు నేలకొరిగి రైతన్నలకు భారీ నష్టం మిగిల్చింది. కూటమి ప్రభుత్వం తప్పనిసరిగా రైతులకు భరోసాగా ఉంటుందని, పంట నష్టపోయిన ప్రతీ రైతును కూటమి ప్రభుత్వం ఆదుకొంటుందని ఈ సందర్భంగా తెలియజేసారు.
ఈ కార్యక్రమంలో కోరుకొండ మండలం వ్యవసాయ శాఖ అధికారులు, జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై కఠిన చర్యలు

## రెండు లారీలు స్వాధీనం

## ఎఫ్ఐఆర్‌లు నమోదు




**కొవ్వూరు, పెన్ పవర్, అక్టోబర్ 31:**తూర్పు గోదావరి జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి డి.ఫణిభూషణ రెడ్డి, ఇసుక టాస్క్ ఫోర్స్ అధికారి ఆంజనేయులు సిబ్బందితో కలిసి గురువారం కొవ్వూరు, వాడపల్లి గ్రామాలలో నిర్వహించిన తనిఖీలలో ఏపీ 39 డబ్ల్యూడి 3566, ఏపీ 39 యూఎక్స్ 4579 వాహనాలు సరైన పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. వాహనాలను కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద భద్రపరచడమైనది. తదుపరి పరిశీలనలో ఇబ్రహీంపట్నం గనులు, భూగర్భశాఖ సంచాలకులు వారికి పై వాహనాలు గతంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రం సత్తుపల్లి పరిధి గుండా అక్రమ ఇసుక రవాణా చేసిన కేసుల్లో పట్టుబడినట్లు, జరిమానాలు విధించబడి, ఎఫ్ఐఆర్‌లు నమోదు అయినట్లు తెలియజేశారు. ఏపీఎస్ఎంఎస్ పోర్టల్‌లో వాహనాలను బ్లాక్ చేసినప్పటికీ, సంబంధిత యజమానులు తిరిగి బిల్లు లేకుండా అక్రమ రవాణా చేసినట్లు గుర్తించబడింది. ఈ నేపథ్యంలో నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించినందున, జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి శుక్రవారం కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్‌లో పై రెండు వాహనాలపై క్రిమినల్ చర్యల నిమిత్తం ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించారు. ఇకపై ఇసుక అక్రమ రవాణాలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి హెచ్చరించారు.

# కూటమి ప్రభుత్వం లో మహిళలు పై దాడిలు

* రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
* కూటమి ప్రభుత్వం పై ఎమ్మెల్సీ ఇజ్రాయిల్ మండిపాటు



**అల్లవరం,పెన్ పవర్,అక్టోబర్ 31:**తునిలో మైనర్ బాలికపై నారాయణరావు అనే వ్యక్తి చేసిన దారుణం మరువకముందే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమలో ఐ.పోలవరం మండలం బాణాపురంలో మరో పైశాచిక ఘటన వెలుగు చూసింది. ఐ.పోలవరం మండలం బాణాపురం గ్రామానికి చెందిన 10 ఏళ్ల ఆరవ తరగతి చదువుతున్న బాలికపై పునరావృతంగా అఘాయిత్యం చేసిన రాయపురెడ్డి సత్య వెంకట కృష్ణ (బాబీ) పై పోక్స్ చట్టం ప్రకారం,ఐపీసీ సెక్షన్స్ ప్రకారం తీవ్రంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయని, రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, మైనర్ బాలికలపై,మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువైపోయాయని దీనికి పూర్తిగా హోమ్ మినిస్టర్ అనిత బాధ్యత వహించి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంజాయి రాష్ట్రంగాను, మద్యం ఆంధ్ర ప్రదేశ్ గాను మారిపోయిందని దీనివల్ల ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతున్నాయని, వెలుగులోకి వచ్చే సంఘటనలు కొన్ని మాత్రమేనని, రాష్ట్రంలో ఇటువంటి సంఘటనలు చాలా జరుగుతున్నప్పటికీ గుట్టుగా ఉంచుతున్నారని ఈ సందర్భంగా
తెలియజేశారు.మహిళలపై,బాలికలపై ఇటువంటి అఘాయిత్యాలు జరుగుతుంటే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కనీసం స్పందించకపోవడం విడ్డూరంగా ఉందని, తక్షణమే ఇటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్ సీపీ పార్టీ తరఫున ఉద్యమం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్‌లో క్యాండిల్ ర్యాలీ

## అమరవీరులకీ నివాళులర్పించిన కమాండెంట్ నాగేంద్రరావు

## అక్టోబర్ 21-31 వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాలు విజయవంతంగా

## సర్దార్ వల్లభభాయి పటేల్ జయంతితో ముగింపు కార్యక్రమం




**కాకినాడ రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 31:**
పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపులో భాగంగా ఏపీ ఎస్పీ మూడవ బెటాలియన్‌లో కమాండెంట్ ఎం. నాగేంద్రరావు పర్యవేక్షణలో ఘనంగా క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు.రాష్ట్ర డీజీపీ, ఏపీఎస్పీ బెటాలియన్ ఐజీ పి. రాజకుమారి, డీఐజీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరిగింది.ర్యాలీలో అసిస్టెంట్ కమాండెంట్లు డి. మురళీకుమార్, ఎస్. మన్మధరావు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్, యూనిట్ మెడికల్ ఆఫీసర్ బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.ర్యాలీ బెటాలియన్ నుండి స్థూపం వరకు సాగి, "జోహార్ అమరవీరులకు జోహార్!" అంటూ నినాదాలు చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరులకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ నాగేంద్రరావు మాట్లాడుతూ "ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అక్టోబర్ 21 నుండి 31 వరకు పదిరోజులపాటు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించాం. అందులో భాగంగా వ్యాసరచన పోటీలు, రక్తదాన శిబిరాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేశాం" అని తెలిపారు."ఈరోజు సర్దార్ వల్లభభాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ నిర్వహించి, సిబ్బందితో ఎక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించాం. అనంతరం క్యాండిల్ ర్యాలీతో పాటు ఐదు నిమిషాలు మౌనం పాటించాం" అని చెప్పారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com